JANA SAINYAM

# జనసైన్యం

ప్రజల పక్షం జనసైన్యం

తెలుగు దినపత్రిక





కరీంనగర్ జిల్లా. సంపుటి 3. సంచిక 286 05 శుక్రవారం జూన్ 2026 ఎడిటర్ గుంటపల్లి స్వామి https://epaper.janasainyam.in పేజీలు: 12 రూ.5


## ప్రజల చెంతకే పాలనను తీసుకురావడమే ప్రజా పాలన

జనసైన్యం సిటి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రవేశపెట్టిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" 99 రోజల కార్యచరణలో భాగంగా కరీంనగర్ నగరపాలక సంస్థ ఆద్వర్యంలో " ప్రత్యేక వార్డుల సభలు" ఘనంగా ప్రారంభమయ్యాయి. జూన్ 4 నుండి 10వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు " ప్రతేక వార్డు సభలు జరగనున్నాయి. గురువారం మొదటి రోజు నగరంలోని చింతకుంట, కొత్తపల్లి, రేకుర్తి, సీతారాంపూర్, మల్కాపూర్, విద్యానగర్, పద్మానగర్, రాంనగర్ ప్రాంతాల పరిధిలో గల14,15,16,17,18,19,20,21,22,23,24,25,46, 47, 48 డివిజన్లకు సంబంధించి రేకుర్తి ప్రాంతంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో " ప్రత్యేక వార్డుల సభ" జరిగింది. జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, కమీషనర్ ప్రఫుల్ దేశాయ్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సంబంధిత డివిజన్ల కార్పోరేటర్ల సమక్షంలో వార్డుల వారిగా ప్రజల సమస్యలు వాటి పరిష్కారం, పలు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల పై సభలో చర్చించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో నగరపాలక సంస్థ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో పాటు ప్రజల సమస్యలు, చేపట్టబోయే కార్యక్రమాల పై ప్రస్తావించారు. నగరపాలక సంస్థ లో ప్రధాన విభాగాలైన ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, సానిటేషన్ విభాగాల వారిగా చేపడుతున్న కార్యక్రమాల పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఇంజనీరింగ్ విభాగం ద్వారా సంబంధిత 15 డివిజన్లలో యూఐడీఎఫ్ స్కీంలో 15 కోట్ల రూపాయల నిధులతో చేపట్టబోయే పలు అభివృద్ధి పనులతో పాటు ప్రస్తుతం 5 కోట్ల సాధారణ నిధులతో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, మాన్ సూన్ ప్రిపరేషన్, 6 లక్షల నిధులతో డీ సి స్టేషన్, కార్యక్రమాల పై వివరించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో మొత్తం 15 డివిజన్లలో కోటి 50 లక్షలతో డివిజన్లకు 10 లక్షల చొప్పున నిధులు కేటాయించి అంతర్గత రోడ్లు,మరుగునీటి కాలువల అభివృద్ధి పనులు చేస్తున్నట్లు వివరించారు. ?టౌన్ ప్లానింగ్ విభాగం ద్వారా భవన నిర్మాణ అనుమతుల మంజూరు, మస్టర్ ప్లాన్ అమలు, లే అవుట్ల పరిశీలన, అక్రమ నిర్మాణాల నియంత్రణ, రోడ్ల విస్తరణకు అవసరమైన ప్రణాళికలు రూపొందించడం,



జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

ప్రజా సౌకర్యాల పరిరక్షణ, ఇంకుడు గుంతలు, 2027 జనాభా గణన తదితర అంశాలను ప్రజలకు వివరించారు. పారిశుధ్య విభాగం ద్వారా వర్షకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు, దోమల నివారణ చర్యలు, పరిసరాల పరిశుభ్రత, వ్యర్థ పదార్థాల నిర్వాహణా, 2026 నిబంధన ప్రకారం 4 విభాగాలుగా సెక్రిగేషన్ ప్రక్రియ, ప్లాస్టిక్ నివారణ, డీఆర్ సీసీ, కంపోస్టు ల నిర్వహణ, తదితర విషయాల పై అవగాహన కల్పించారు. స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దడంలో ప్రజల యొక్క భాగస్వామ్యం పై వివరించారు. వార్డుల సభలో ప్రత్యేక కౌంటర్లు చేసి ప్రజల నుండి వినతి పత్రాలను స్వీకరించారు. అనంతరం హరితోత్సవంలో భాగంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు రేకుర్తి ప్రభుత్వ పాఠశాల ఆవరణలో కార్పోరేటర్లతో కలిసి మొక్కలు నాటి నీరు పోశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ... ప్రజల చెంతకే పాలనను తీసుకురావడమే ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ముఖ్య ఉద్దేశమన్నారు. డివిజన్ల వారీగా ప్రజా సమస్యలను ప్రాధాన్యత క్రమంలో గుర్తించి వార్డుల సభల్లో చర్చించి పరిష్కరించుకోవాలని సూచించారు. డివిజన్ల పరిశు భ్రత చాలా ముఖ్యం అన్నారు. కరీంనగర్ నగరాన్ని స్వచ్ఛ నగరంగా మార్చడంలో ప్రజలు ముఖ్య పాత్ర పోషించాలన్నారు. ఉత్పత్తి అయ్యే చెత్తను 4 పద్దతిల్లో వేరు చేసి నగరపాలక సంస్థ కార్మీకులకు అందించాలన్నారు. డివిజన్ల లో ఆరోగ్య కేంద్రాలు, హెల్త్ సెంటర్లను వినియోగించుకోవాలని సూచించారు. నగరంలో జరుగుతున్న పెన్షన్ మ్యాపింగ్ లో ఆన్ లైన్ ఫోటో ఐడెంటిఫికేషన్ కేవైసీ తప్పక చేయించుకోవాలని పిలుపు నిచ్చారు. డివిజన్ల లో శిథిలావస్థలో ఉన్న గృహాల ను గుర్తించి తొలగించాలన్నారు. మీ ప్రాంతాల్లో పార్కుల స్థలాలను కాపాడుకుంటూ... పార్కులను అభివృద్ధి చేస్కోవాలని అన్నారు. డివిజన్ల వారిగా ప్రతి సమస్యను గుర్తించి పరిష్కరించుకోవాలని సూచించారు.

ఈ సంధర్బంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ.... ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో నగర వ్యాప్తంగా 99 రోజుల కార్యచరణలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. డివిజన్ల వారిగా అభివృద్ధి పనులు చేయడంతో పాటు ప్రజల కు ప్రభుత్వ సంక్షేమ పథకాలను చేరుస్తున్నట్లు తెలిపారు. పారిశుధ్య పనులను ప్రణాళిక బద్ధంగా అమలు చేస్తున్నామని తెలిపారు. మాన్ సూన్ పై ముదస్తు ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. నగరంలోని డంపుయార్డు ప్రక్షాళన కోసం అర్బన్ చాలేంజ్ ఫండ్ స్కీంలో 80 కోట్లు కేటాయించామని తెలిపారు. త్వరలోనే డంపుయార్డు ను ప్రక్షాళన చేస్తామని తెలిపారు. ప్రజలు నగర పరిశుభ్రత పై దృష్టి పెట్టాలని సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ లో నూతన పద్దతులను అవలంబించాలన్నారు. ఇంట్లో ఉత్పత్తి అయిన చెత్తను 4 పద్దతుల్లో వేరు చేసి... స్వచ్ఛ నగరంగా మార్చడంలో బాగ స్వాములు కావాలనే వారు. ఇందిరమ్మ నివాస గృహాల పథకంలో అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి... నివాస గృహాల నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిపారు. మొదటి విడుతలో 1300 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామన్నారు. రెండో విడిత వచ్చే 2 వేల ఇండ్ల కోసం ముందస్తు ప్రణాళిక చేశామన్నారు. రెండో విడుతలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం 500 నివాస గృహాలను గతంలో పూనాది లెవల్ లో ఆగిపోయిన వాటిని పరిగణలోకి తీస్కోని పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తామన్నారు. పెన్షన్ కు సంబంధించిన ఫోటో ఐడెంటిఫికేషన్ ప్రక్రియ పూర్తి చేస్కోవాలని పిలుపు నిచ్చారు. 2027 జన గణన నగరంలో కొనసాగుతుందని.. ప్రతి ఒక్కరు జన గణన ప్రక్రియలో వివరాలను నమోదు చేస్కోవాలని పిలుపు నిచ్చారు.

ఈ సంధర్బంగా డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ... 99 రోజల ప్రగతి ప్రణాళిక లో చాలా సమస్యలను మా పాలకవర్గం పరిష్కారం చేస్తున్నట్లు వివరించారు. డివిజన్ల వారిగా ఇంకా ఉన్న ప్రజల సమస్యల పరిష్కారం పై అధికారులు ప్రభుత్వానికి నివేధించాలని కోరారు. ప్రభుత్వాలు ప్రజా సమస్యలను పరిష్కరిస్తేనే... చేపట్టే కార్యక్రమాల పై ప్రజలకు విశ్వాసం కలుగుతుందని తెలిపారు. ప్రతి సమస్యను అధికారులు ప్రభుత్వం దృష్టికి తీస్కెల్లేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు సుధగోని మాధవి, పర్వతం మల్లేషం, గంట శ్రీనివాస్, వాసాల రమేష్, వరాల నర్సింగ్, ఒంటెల సత్యనారాయణ, కాంతాల జగన్ రెడ్డి, అదనపు కమీషనర్ ఆయాజ్, సువార్త, డిప్యూటీ కమీషనర్లు ఖాధర్ మొహియుద్దీన్, వేణు, పలు విభాల అధికారులు, డివిజన్ల ప్రజలు పాల్గొన్నారు.

## ఉద్యమంలా బడిబాట చేపట్టాలి

జనసైన్యం సిటి

జిల్లాలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బడిబాట కార్యక్రమాన్ని ఉద్యమంలా నిర్వహించి, ప్రతి పాఠశాల వయస్సు గల బాలబాలిక ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) డా. అశ్విని తానాజీ వాకడే, ఐఏఎస్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా విద్యాధికారి ప్రశాంత్ రెడ్డి సమక్షంలో నిర్వహించిన జిల్లా స్థాయి సమన్వయ సమావేశంలో ఆమె మాట్లాడారు. బడిబయట ఉన్న పిల్లలు, ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న నాణ్యమైన విద్య, మౌలిక సదుపాయాలు, సంక్షేమ పథకాలు, వినూత్న కార్యక్రమాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు. గ్రామాలు, కాలనీలు, తండాలు, గిరిజన ప్రాంతాల్లో ప్రత్యేక ప్రచార



అదనపు కలెక్టర్ డా. అశ్విని తానాజీ వాకడే, ఐఏఎస్

కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రత్యేక అవసరాలున్న పిల్లలను గుర్తించి భవిత కేంద్రాల్లో నమోదు చేయాలని ఆదేశించారు. ఐదేళ్లు నిండిన ప్రతి బాలబాలికను ప్రథమ తరగతిలో చేర్పించడంతో పాటు, ట్రాన్సిషన్ తరగతులైన 5వ నుంచి 6వ తరగతి, 7వ నుంచి 8వ తరగతి, 10వ తరగతి అనంతర ప్రవేశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. పాఠశాలలు పునఃప్రారంభమయ్యే నాటికి పరిశుభ్రత, తాగునీటి సౌకర్యాలు, పచ్చదనం, ఆకర్షణీయమైన వాతావరణంతో సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని మండల విద్యాధికారులకు సూచించారు. విద్యార్థులకు మొదటి రోజే పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు అందేలా చూడాలని, పాఠశాల ఆవరణలను రంగురంగులుగా తీర్చిదిద్దాలని తెలిపారు. బడిబాట కార్యక్రమానికి విస్తృత ప్రచారం కల్పించేందుకు ప్రత్యేక "బడిబాట గీతం" రూపొందించాలని కూడా ఆదేశించారు.

జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి గీత మాట్లాడుతూ బడిబాట కార్యక్రమ విజయవంతానికి గ్రామీణాభివృద్ధి శాఖ సంపూర్ణ సహకారం అందిస్తుందని తెలిపారు. గ్రామ స్థాయిలో బడిబయట ఉన్న పిల్లలను గుర్తించి ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు చేయించేందుకు ప్రత్యేక చర్యలు చేపడతామని, విద్యాశాఖతో సమన్వయంగా పనిచేస్తామని పేర్కొన్నారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి ప్రశాంత్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి జెడ్పి సీఈవో పవన్ కుమార్, కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ ప్రసాద్, విద్యాశాఖ కోఆర్డినేటర్లు శ్రీనివాసు అశోక్ రెడ్డి శ్రీనివాస్ జిల్లా స్థాయి అధికారులు, సీడీపీఓలు, మండల విద్యాధికారులు పాల్గొన్నారు.






మహేష్ కు జన్మదిన శుభాకాంక్షలు

## మహిళల సమస్యల పరిష్కారం కోసమే ఎన్.ఎఫ్.ఐ డబ్ల్యూ ఉద్యమిస్తోంది.




సమాజంలో మహిళల హక్కుల పరిరక్షణ కోసం, వారి అభ్యున్నతి కోసం, సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేసేది భారత జాతీయ మహిళా సమాఖ్య అని ఎన్.ఎఫ్.ఐ డబ్ల్యూ సీనియర్ నాయకురాలు, మాజీ ఎంపీటీసీ గూడెం లక్ష్మీ అన్నారు. భారత జాతీయ మహిళా సమాఖ్య 72వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ లోని బద్దం ఎల్లారెడ్డి భవన్ వద్ద ఏర్పాటు చేసిన ఎన్.ఎఫ్. ఐ. డబ్ల్యూ జెండాను లక్ష్మీ ఎగురవేశారు. ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ రాజ్యాంగంలో పొందుపరిచిన మహిళల చట్టాలను, హక్కులను మహిళ లోకానికి తెలియజేసేందుకు వారిలో చైతన్యాన్ని నింపడానికి, అన్యాయాలను, అత్యాచారాలను అరికట్టేందుకు భారత జాతీయ మహిళా సమాఖ్య ఆవిర్భవించిందని, 72 సంవత్సరాలుగా ఈ దేశంలో మహిళల సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించిందని ప్రధానంగా మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించడం కోసం పాలక ప్రభుత్వాలపై సాధించేవరకు పోరాటాలు నిర్వహించినది మహిళా సమాఖ్య అని, ఆరుట్ల కమలాదేవి లాంటి గొప్ప,గొప్ప మహిళలు ఈ సమాఖ్య లో పనిచేశారని లక్ష్మి గుర్తు చేశారు. ఎన్.ఎఫ్.ఐ.డబ్ల్యూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి బీర్ల పద్మ,కొట్టె అంజలి మాట్లాడుతూ వంటింటికే పరిమితమైన మహిళలను చైతన్య వంతం చేసి వారిలో ధైర్యాన్ని నింపి,సామాజిక,ఆర్థిక,రాజకీయ రంగాల్లో మహిళలకు సముచిత స్థానం కావాలనీ,విద్యా,ఉద్యోగ,ఉపాధి అవకాశాల్లో కూడా ప్రాధాన్యత ఇవ్వాలని పోరాడిన సంఘం ఎన్.ఎఫ్. ఐ. డబ్ల్యూ అని, ఎక్కడ మహిళలను చిన్న చూపు చూసా,అవహేళన చేసినా,వరకట్న వేధింపులకు గురి చేసినా,అత్యాచార ఘటనలు జరిగినా బాధితుల పక్షాన ముందుండి పోరాటాలు నిర్వహిస్తున్న ఏకైక మహిళా సమాఖ్య ఎన్. ఎఫ్. ఐ. డబ్ల్యూ అని పద్మ, అంజలి పేర్కొన్నారు.

కార్యక్రమంలో భారత జాతీయ మహిళా సమాఖ్య ఎన్.ఎఫ్.ఐ.డబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు బీర్ల పద్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్టె అంజలి,జిల్లా సహాయ కార్యదర్శి కందుకూరి సావిత్రి,కోశాధికారి రాగుల మల్లిక, జిల్లా కార్యవర్గ,కౌన్సిల్ సభ్యులు ఎ.సంధ్య, జి.రజిత, బి.మున్నీ, డి.సరోజన,ఎం.పద్మ, ఎ.భాగ్య,ఎస్. శోభ,ఎన్.లక్ష్మీ,బి.సుజాత తదితరులు పాల్గొన్నారు.

## స్కూళ్లలో అక్రమ దోపిడిని అరికట్టాలి




ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థులు, వారి తల్లిదండ్రులను దోచుకుంటూ పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, స్కూల్ యూనిఫాంలను అమ్ముతున్న యాజమాన్యాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ కరీంనగర్ నగర కమిటీ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారికి వినతిపత్రం అందజేశారు.ఆసంపెల్లి వినయ్ సాగర్ ఎస్ఎఫ్ఐ నగర్ కార్యదర్శి.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి ఆసంపెల్లి వినయ్ సాగర్ మాట్లాడుతూ, విద్య హక్కు అయినప్పటికీ నేడు కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యను పూర్తిగా వ్యాపార వస్తువుగా మార్చి తల్లిదండ్రులపై వేలాది రూపాయల అదనపు భారం మోపుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా అనేక ప్రైవేట్ పాఠశాలలలో మరియు తమకు అనుబంధంగా ఉన్న దుకాణాల ద్వారా పుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫాంల నో అమ్ముతున్నారని తెలియజేశారు.విద్యాశాఖ అధికారులు ప్రతి ఏడాది తనిఖీలు నిర్వహించకపోవడం మరియు వారి నిర్లక్ష్యం కారణంగా ప్రైవేట్ విద్యా మాఫియా లాగా మారుతుంది ఆవేదన వ్యక్తం చేశారు. పేద, మధ్యతరగతి కుటుంబాలు పిల్లల చదువుల కోసం అప్పులు చేసే పరిస్థితి ఏర్పడుతుండగా ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు మౌనంగా ఉండటం బాధాకరమని పేర్కొన్నారు.జిల్లాలోని అన్ని ప్రైవేట్ పాఠశాలల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, నిబంధనలను ఉల్లంఘిస్తున్న యాజమాన్యాల గుర్తింపుతో పాటు వారి గుర్తింపును రద్దు చేసే వరకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను చేపడతామని హెచ్చరించారు.

విద్యను వ్యాపారీకరణ చేసే విధానాలకు వ్యతిరేకంగా విద్యార్థి ఉద్యమం నిరంతరం పోరాడుతుందని, ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడమే విద్యారంగ సమస్యలకు శాశ్వత పరిష్కారమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నగర కమిటీ సభ్యులు జిల్లాల నవదీప్, శ్రీ విష్ణు, అమన్ దేవ్, వంశీ, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## దొంగతనానికి పాల్పడుతున్న భార్యాభర్తల అరెస్ట్

**జనసైన్యం సిటి**

దొంగతనానికి పాల్పడుతున్న భార్యాభర్తల అరెస్ట్ చేసి వారివద్ద నుండి నగల స్వాదినం చేసుకుని గురువారం రిమాండ్ కి తరలించారు.జగిత్యాల జిల్లా మెట్ పల్లి సర్కిల్ పరిధిలోనీ ఇబ్రహీంపట్నం ,మల్లాపూర్,మెట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు గ్రామాల్లోనీ దేవలయాలలో వరుస దొంగతనాలు జరుగుతుండగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు మెట్ పల్లి డిఎస్పి రాములు ఆధ్వర్యంలో మెట్ పల్లి సిఐ బి సురేష్ బాబు నేతృత్వంలో మెట్ పల్లి ఎస్ ఐ కిరణ్ కుమార్ ,మల్లాపూర్ ఎస్ ఐ అనిల్,ఇబ్రహీంపట్నం ఎస్ ఐ జి నవీన్ కుమార్ ఐడి పార్టీ కానిస్టేబుల్ విశాల్,కిరణ్ ప్రణయ్ లతో కలిసి గాలిస్తుండగా సిసి ఫుటేజ్ ఆధారంగా దొంగలను గుర్తించి వారికోసం గాలిస్తుండగా దొంగలు వెల్లుల్ల గ్రామానికి చెందిన ఆరే శంకర్ (50)లు మరియు అతని భార్య ఆరే అనూష (45) లు మరి కొందరు కలిసి ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని బండలింగాపూర్, వర్షకొండ, తిమ్మాపూర్, వేములకుర్తి గ్రామాల్లోని పలు దేవలయాలలో మెట్ పల్లి మండలం ఆత్మకూరు,వేంపేట్ , మల్లాపూర్ మండలంలోని సిర్పూర్ ,రాఘవపేట్ లోని పలు దేవలయాలలో కథలాపూర్ మండలంలోని ఊట్పల్లి గ్రామంలో మొత్తంగా 8 కేసులలో నిందితుల గా ఉన్న వీరిని




నమ్మకదగిన సమాచారం మేరకు నిందితుల ను పట్టుకొని విచారించగా ఎనిమిది కేసులలో పైన తెలిపిన గ్రామాల్లోని టెంపుల్ లలో దొంగతనం చేసినట్లుగా ఒప్పుకోగా, వారి వద్ద నుండి వారు దొంగతనం చేసిన దొంగ సొత్తు 20గ్రాముల బంగారం,1.250 కేజీల వెండిని స్వాధీనం చేసుకొని వారిని అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించినట్లు ఇబ్రహింపట్నం ఎస్ ఐ పెర్కోన్నారు.

## ఆధునిక మార్కెటింగ్ విధానాల పరిశీలనకు కర్ణాటక స్టడీ టూర్



**జనసైన్యం సిటి**
ఆధునిక మార్కెటింగ్ విధానాలు, రైతులకు అందిస్తున్న సౌకర్యాలు, మార్కెట్ నిర్వహణలో అమలవుతున్న ఉత్తమ పద్ధతులను అధ్యయనం చేసేందుకు కర్ణాటక రాష్ట్రానికి విచ్చేయడం జరిగిందని వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ అన్నారు. గురువారం కర్ణాటక రాష్ట్రంలోని సిద్ధనూరు నియోజకవర్గం జనతాగంజ్ మార్కెట్ యార్డును కమిటీ ప్రతినిధులు సందర్శించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్టడీ టూర్‌లో భాగంగా చేపట్టిన ఈ పర్యటనలో మార్కెట్ యార్డులోని మౌలిక వసతులు, ధాన్యం కొనుగోలు--అమ్మకాల ప్రక్రియ, రైతులకు కల్పిస్తున్న సేవలు, గోదాముల నిర్వహణ, పారదర్శక మార్కెటింగ్ విధానాలను పాలకవర్గ సభ్యులు పరిశీలించారు. మార్కెట్ యార్డు అధికారులతో సమావేశమై అక్కడ అమలవుతున్న విధానాలపై వివరాలు తెలుసుకున్నారు. వేములవాడ మార్కెట్ యార్డులో రైతులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు, మార్కెట్ అభివృద్ధికి దోహదపడే అంశాలను అధ్యయనం చేస్తున్నట్లు పాలకవర్గ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కత్తి కనకయ్య, పాలకుర్తి పరశురాము, ఖమ్మం గణేష్, మానుపాటి పరుశురాములు, చెరుకు శంకర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల సంక్షేమమే సమాజ అభివృద్ధికి పునాది



**జనసైన్యం సిటి**
జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని మేడిపల్లి మండలం మాచాపూర్ గ్రామంలో రూ.12 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన అంగన్వాడీ కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు. చిన్నారుల విద్య, పోషణ, ఆరోగ్య పరిరక్షణకు ఈ అంగన్వాడీ కేంద్రం ఎంతో ఉపయోగపడనుంది. గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన మౌలిక వసతుల కల్పన, బాలల భవిష్యత్తు అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా విప్ పేర్కొన్నారు.

## అక్రమ అరెస్టును ఖండిస్తున్నాం

### USFI జిల్లా కార్యదర్శి సంద గణేష్



**జనసైన్యం సిటి**
ఎలాంటి అనుమతులు లేకుండా కరీంనగర్ పట్టణంలో ఎలైట్ ఫంక్షన్ హాల్ లో జేడీ లక్ష్మీనారాయణ గారితో రేసోనన్స్ అనే కళాశాలకు ఎలాంటి అనుమతులు లేకుండా సదస్సు నిర్వహించడాన్ని అడ్డుకుంటున్నామని తెలియజేసిన ఫార్వర్డ్ బ్యాంక్ పార్టీ జిల్లా కార్యదర్శి బండారి శేఖర్ గారిని అక్రమంగా అరెస్టు చేయడానికి వారు పత్రికా ప్రకటన ద్వారా తీవ్రంగా ఖండించారు. అనంతరం గణేష్ మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా సదస్సు నిర్వహిస్తున్న వారిపై కేసులు నమోదు చేయకుండా ప్రజాస్వామ్యంగా తప్పును తప్పు అని ప్రశ్నించిన నాయకులను అరెస్టు చేయడం సరైనది కాదన్నారు పోలీసులు ఎలాంటి అనుమతులు లేకుండా సదస్సు నిర్వహించిన వారిపై తక్షణమే కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు అదేవిధంగా కరీంనగర్ పట్టణంలో అనుమతులు లేకుండా అనేక విద్యాసంస్థలు ప్రచారాలు నిర్వహిస్తూ అడ్మిషన్ చేస్తున్నాయని తెలిపారు వీటిపై జిల్లా విద్యాధికారులు నిర్లక్ష్యంగా వివరించడం సిగ్గుచేటు అన్నారు ఇప్పటికైనా అనుమతులు లేని విద్యాసంస్థలపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని లేనిపాక్షంలో ఐక్య ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు అనేది పోలీసులు గమనించాలని కోరారు.



## అనుమతి లేని అకాడములకు పోలీసుల అండ



ఏఐఎఫ్బి బండారి శేఖర్

**జనసైన్యం సిటి**
కరీంనగర్ నగరంలో అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థలు, అకాడమీల ఎదుట భవిష్యత్తులో పెద్ద ఎత్తున ధర్నాలు నిర్వహిస్తామని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ (AIFB) జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ హెచ్చరించారు. గురువారం ఆయనను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి కొత్తపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బండారి శేఖర్ మాట్లాడుతూ, అరెస్టులతో తమ ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయలేరని స్పష్టం చేశారు. ప్రభుత్వ తీరుపై ఆందోళన కలుగుతున్నదని అన్నారు. అనుమతిలేని విద్యాసాంస్థలను ప్రోత్సహిస్తున్నదా అని ప్రశ్నించారు. కరీంనగర్ నగరంలో అనుమతి లేని 'రెజోనెన్స్ అకాడమీ' ప్రచార కార్యక్రమానికి వస్తున్న మాజీ ఐపీఎస్ అధికారి జేడీ లక్ష్మీనారాయణను అడ్డుకుంటామని చెబితే ప్రభుత్వానికి వచ్చిన ఇబ్బంది ఏంటని ఆయన ప్రశ్నించారు. అనుమతులు లేకుండా ప్రైవేట్ స్కూళ్లు, కాలేజీలు, అకాడమీలు ఎలా నిర్వహిస్తారని నిలదీశారు. జేడీ లక్ష్మీనారాయణకు విజ్ఞప్తి: "మాజీ ఐపీఎస్ జేడీ లక్ష్మీనారాయణ గారంటే మాకు ఎంతో గౌరవం ఉంది. కానీ కరీంనగర్‌లోని ఎలైట్ హోటల్‌లో అనుమతి లేని రెజోనెన్స్ అకాడమీకి సంబంధించి IIT-JEE, NEET ఫౌండేషన్ పేరుతో జరుగుతున్న ప్రచారానికి ఆయన రావడం సరికాదు. దీన్ని ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నాం" అని శేఖర్ పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును, తల్లిదండ్రుల అవసరాలను విద్యాసంస్థలు వ్యాపార అవకాశంగా మార్చుకుంటే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. నిబంధనల ఉల్లంఘన: అకాడమీల పేరుతో పగటిపూట కూడా కళాశాలలు నడపడం నిబంధనలకు విరుద్ధమని, నిబంధనల ప్రకారం అకాడమీలు కేవలం సాయంత్రం వేళల్లో మాత్రమే నిర్వహించుకోవాలని ఆయన గుర్తుచేశారు. చట్టవిరుద్ధంగా, ఎలాంటి అనుమతులు లేకుండా విచ్చలవిడిగా విద్యాసంస్థలు ఏర్పాటు చేస్తే వాటిపై కఠిన చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో విద్యార్థి లోకం తరపున ఆందోళనలను ఉధృతం చేస్తామని బండారి శేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## భూపాలపల్లి నియోజకవర్గ మాస్టర్ ట్రైనర్‌గా సిరాజ్ హుస్సేన్

**జనసైన్యం సిటి**
ఎన్నికల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (Special Intensive Revision - SIR) ప్రక్రియలకు సంబంధించిన బూత్ లెవల్ ఏజెంట్ల (B L Aలు) శిక్షణ, సమన్వయ బాధ్యతల కోసం భూపాలపల్లి అసెంబ్లీ నియోజకవర్గ మాస్టర్ ట్రైనర్‌గా రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు సిరాజ్ హుస్సేన్‌ను పీసీసీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ నియమించారు. ఈ సందర్భంగా సిరాజ్ హుస్సేన్ మాట్లాడుతూ, పార్టీ అధిష్టానం తనపై ఉంచిన నమ్మకానికి అనుగుణంగా బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని తెలిపారు. ఎన్నికల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో బూత్ లెవల్ ఏజెంట్లకు సమగ్ర శిక్షణ అందించి, వారి సామర్థ్యాలను పెంపొందించే దిశగా ప్రత్యేక కార్యాచరణ చేపడతామని చెప్పారు. బీఎల్ఏల శిక్షణ కార్యక్రమంలో భూపాలపల్లి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా నిలబెట్టేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఎన్నికల జాబితాల సవరణ ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అవగాహన, శిక్షణ కార్యక్రమాలను విస్తృతంగా చేపడతామని తెలిపారు. పార్టీ అప్పగించిన బాధ్యతలను విజయవంతంగా నిర్వర్తించి, కాంగ్రెస్ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీసీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వరరావు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మేడిపల్లి సత్యం, కవ్వంపల్లి సత్యనారాయణతో పాటు పార్టీ నాయకత్వానికి, ఇతర నాయకులకు సిరాజ్ హుస్సేన్ కృతజ్ఞతలు తెలిపారు.



## కరీంనగర్ గ్లోబల్ సిటీగా మారే దిశగా అడుగులు వేస్తుంది



**జనసైన్యం సిటి**

కరీంనగర్ బహుత్ తేజీ సే ఏక్ గ్లోబల్ సిటీ బన్నే కీ ఓర్ బఢ్ రహా హై....యే తెలంగాణ కా గౌరవ్ హై.... (కరీంనగర్ చాలా వేగంగా ఒక గ్లోబల్ సిటీగా మారే దిశగా అడుగులు వేస్తోంది. ఇది తెలంగాణ కే గర్వకారణం.) అని నగర మేయర్ కొలగని శ్రీనివాస్ అన్నారు. ఉత్తరాఖండ్ రాష్ట్రం ఋషి కేష్ లో జరిగిన ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ మేయర్స్ 117 వ సమావేశంలో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ పై వ్యాఖ్యలు చేశారు. జూన్ 3 , నాలుగు తేదీల్లో ఋషికేష్ జరిగిన ఆల్ ఇండియా మేయర్స్ సమావేశాల్లో పాల్గొన్న కోలగాని శ్రీనివాస్ ముందుగా సమావేశంలో పాల్గొన్న ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి , రాష్ట్ర మంత్రులు , ఎంపీలు , సహచర మేయర్లు , అధికారులందరికీ నమస్కారాలు తెలియజేసి కరీంనగర్ స్మార్ట్ సిటీ , అర్బన్ డెవలప్మెంట్ గురించి హిందీలో తన ప్రసంగాన్ని కొనసాగించి అందర్నీ ఆకట్టుకున్నారు. ముఖ్యంగా స్మార్ట్ సిటీ కా మతలబ్ సిర్ఫ్ టెక్నాలజీ నహీం, బల్కి లోగోం కీ జిందగీ కో ఆసాన్ బనానా హై....(స్మార్ట్ సిటీ అంటే కేవలం సాంకేతికత మాత్రమే కాదు, ప్రజల జీవితాలను సులభతరం చేయడం.)అని అన్నారు. కరీంనగర్, తెలంగాణలోని ఒక ముఖ్యమైన ,వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరమని, దీనిని కేంద్ర ప్రభుత్వ 'స్మార్ట్ సిటీ మిషన్' కింద ఎంపిక చేశారన్నారు. కరీంనగర్‌ను ఒక ఆధునిక నగరంగా మార్చడానికి అనేక పెద్ద మార్పులుజరుగుతున్నాయన్నారు నగరంలో స్మార్ట్ రోడ్లు, మంచి ఫుట్‌పాత్‌లు , డ్రైనేజీలు , నగరం మొత్తంలో సీసీటీవీ కెమెరాలు కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా భద్రతను పెంచడానికి అనేక కార్యక్రమాలుజరుగుతున్నాయన్నారు.

# నాణ్యమైన విద్యను అందించాలి

## జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ ప్రశాంత్ రెడ్డి




విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో ప్రధానోపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలని జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ ప్రశాంత్ రెడ్డి పేర్కొన్నారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులకు మార్గదర్శకులుగా వ్యవహరిస్తూ విద్యా ప్రమాణాల పెంపునకు పూర్తి స్థాయిలో చొరవ తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా ఈ విద్యా సంవత్సరంలో ప్రతి పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను 10 శాతం పెంచేందుకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా విద్యాశాఖ అధికారిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన శ్రీ ప్రశాంత్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన సందర్భంగా ఆయన ఈ సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు శ్రీ నలుమాసు సుదర్శన్ మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖ అధికారి సూచనలకు అనుగుణంగా ప్రధానోపాధ్యాయులు ముందుకు సాగుతారని తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ రాపల్లి శ్రీనివాస్ జిల్లాలోని ప్రధానోపాధ్యాయులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కోరగా, త్వరలోనే ఆ సమావేశాన్ని నిర్వహిస్తామని జిల్లా విద్యాశాఖ అధికారి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి శ్రీమతి అనురాధ, కోఆర్డినేటర్లు అశోక్ రెడ్డి, డి. శ్రీనివాస్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కె. శ్రీనివాస్ రెడ్డి, వి. శ్రీనివాస్, జిల్లా పరీక్షల కార్యదర్శి శ్రీ భగవంతయ్య, మండల విద్యాధికారులు శోభారాణి, శ్రీనివాస్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు పద్మ, అనిత కుమారి, శశికాంత్ రెడ్డి, బి శ్రీనివాస్, నరసింహా రెడ్డి, సతీష్, శ్రీనివాస్, సంపత్ కుమారఆచార్య, తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే




మండల పరిధిలోని రామన్నపాలెం గ్రామానికి చెందిన కోమెరాబోయిన కృష్ణారావు గుండెపోటుతో, పామర్తి మోహన్‌రావు అనారోగ్యంతో, ఎస్కే పుల్లా సాహెబగారు పాము కాటుతో ఇటీవల మృతి చెందగా, వారి కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సండ్ర వెంకట వీరయ్య పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కష్టకాలంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, పార్టీ తరపున అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జుంజునూరి కృష్ణకుమారి మరియు మండల, గ్రామ నాయకులు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రక్తదానంతో మహిళను ఆదుకున్న ఆసరా ఫౌండేషన్

**జనసైన్యం సిటి**

కరీంనగర్ జిల్లా కేంద్రానికి చెందిన ఆసరా ఫౌండేషన్ ఆపదలో మహిళను రక్తదానంతో ఆదుకున్నట్లు ఆసరా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మరియు ఎన్ఎస్ఎస్ జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ రాపోలు గోపి కృష్ణ తెలిపారు. కరీంనగర్ కు చెందిన మహిళ అనారోగ్యంతో మెడికవర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆపదలో "ఓ "పాజిటివ్ రక్తం అవసరం కాగా సంస్థ కోశాధికారి శ్రీరామోజు నిఖిల్ 28వ సారి రక్తదానంతో ఆదుకున్నాడు. ఈ సందర్భంగా రక్తదానంతో ప్రాణదాతగా నిలిచిన నిఖిల్ ను ఆసరా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ ఆర్. గోపి కృష్ణ సభ్యులు ఎ. మహేందర్, కె.సతీష్, బి. మహేష్, జి. తిరుపతి, ఎం. రవిచందర్ తదితరులు అభినందించారు.



# ఏడాదిలో 70 కేజీలు తగ్గాడు!



జనసైన్యం సిటి

బరువు తగ్గాలని ఉన్నా బద్ధకంతో దానిపై దృష్టి పెట్టనివారికి నిర్మల్ (D)కు చెందిన S.గంగాప్రసాద్ ఆదర్శంగా నిలుస్తాడు. ఆరోగ్యంపై శ్రద్ధతో ఏడాదిలో ఏకంగా 70కేజీల బరువు తగ్గాడు. గతేడాది 132 కిలోలున్న ఈ యువకుడు ఇప్పుడు 62 కేజీలకు చేరుకున్నాడు. నిత్యం జొన్న రొట్టెలు, పండ్లు తింటూ, గ్రీన్ టీ తాగి బరువు తగ్గినట్లు చెప్పాడు. ఎలాంటి ప్రొడక్టులు వాడలేదని, ఆసుపత్రుల్లో చికిత్స తీసుకోలేదని తెలిపాడు.

# భూమాతను కాపాడుకుంటేనే మానవజాతి మనుగడ

**డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి**

(05 జూన్ "ప్రపంచ పర్యావరణ దినోత్సవం" సందర్భంగా)

ఐరాస నిర్వహించే అతి పెద్ద కార్యక్రమాల్లో ఒకటైన




పర్యావరణ పరిరక్షణ యజ్ఞాన్ని 1973 నుంచి "యూఎన్ ఎన్విరాన్‌మెంటల్ ప్రోగ్రామ్ (ఐరాస పర్యావరణ కార్యక్రమం)"ను నిరంతరం నిర్వహించడం కొనసాగుతూ వస్తున్నది. ఈ ఏడాది ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని అజర్‌బైజాన్‌లో అధికారికంగా నిర్వహిస్తున్నారు. పర్యావరణ ఆరోగ్యమే సకల జీవకోటి సౌభాగ్యమని తెలుసుకొని మన జీవనశైలిని 'హరిత ఆలోచన'ల వైపు మళ్లిస్తేనే మనకు, భవిష్యత్తు తరాలకు ఆరోగ్య గొడుగులు పడతాయని తెలుసుకుందాం. పర్యావరణ కాలుష్యానికి ప్రధాన కారణాలుగా అనాలోచిత సాగు పద్ధతులు, మైనింగ్, ఆటోమొబాల్ ఉద్గారాలు, శిలాజ ఇంధనాల ఉద్గారాలు, అటవీ కార్చిచ్చులు, రేడియోధార్మిక పదార్థాలు, మురుగు నీరు, ప్లాస్టిక్ వ్యర్థాలు, పారిశ్రామికీకరణ, రవాణా, పట్టణీకరణ, భూతాపం, అడవుల నరికి వేత, నిర్మాణ రంగం లాంటి అవాంఛనీయ అంశాలు నిలుస్తున్నాయి. పర్యావరణ కాలుష్యం ఫలితంగా మానవాళి/ప్రాణికోటి అనారోగ్యాలు, జీవ వైవిధ్యానికి విఘాతాలు, వాతావరణ మార్పులు, ఆర్థిక ప్రతికూలతలు, సామాజిక ప్రభావాలు లాంటి పలు దుష్ప్రభావాలు కలుగుతున్నాయి. వివిధ రకాల కాలుష్యాల్లో గాలి, నేల, నీటి, శబ్ద, రేడియోధార్మిక, దుమ్ము, ఉష్ణ, విష వాయు, సముద్ర, కాంతి కాలుష్యాలు ప్రధానమైనవని మనకు తెలుసు.

### కాలుష్యానికి వ్యతిరేకంగా ఉద్యమిద్దాం:

05 జూన్ 2026న ప్రపంచవ్యాప్తంగా మానవాళి ఘనంగా నిర్వహించుకునే "ప్రపంచ పర్యావరణ దినోత్సవం (వరల్డ్ ఎన్విరాన్‌మెంటల్ డే)" నిర్వహించుకునే వేళ 2026 ఇతివృత్తంగా "ప్రకృతి స్ఫూర్తితో. వాతావరణం కోసం. మన భవిష్యత్తు కోసం" అనబడే అంశాన్ని తీసుకున్నారు. నేల, జల కాలుష్యాలకు ప్రధాన ప్రమాదకర కారణంగా నిలుస్తున్న ప్రతికూల వాతావరణ మార్పులకు సరైన సమాధానాలు వెతకాలి. వీటిలో జీవవైవిధ్య పరిరక్షణ, సాంప్రదాయేతర శక్తి వనరుల అన్వేషణ, జీవ వ్యవస్థల పునరుజ్జీవనం లాంటివి చేయాలి. దీనికి తోడుగా ప్లాస్టిక్ కాలుష్యంతో భూమాత ఊపిరి పీల్చడం కష్టంగా తోస్తున్నది. ప్లాస్టిక్ కాలుష్య కోరల్ని పెకిలించడానికి రీయూజ్, రీసైకిల్, రెఫ్యూజ్, రెడ్యూస్, రీథింక్ అనే నినాదాలకు కార్యరూపం దాల్చడం మాత్రమే మన ముందున్న ఉత్తమ కర్తవ్యం. ప్లాస్టిక్ కాలుష్య దుష్ప్రభావంతో వాతావరణ ప్రతికూల మార్పులు, నేల/ప్రకృతి/జల/జీవ వైవిధ్య సంక్షోభాలు, వ్యర్థాల కాలుష్యం లాంటి ప్రమాదకర సమస్యలు ప్రాణికోటి మనుగడను ప్రశ్నార్థకం చేస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏట 11 మిలియన్ టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు భూమాతను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. నేడు ధరణిలో నెలకొన్న జల నెలవులు, నేలలు ప్లాస్టిక్ వ్యర్థాలతో కలుషితం కావడం జరుగుతోంది. నేల లేదా జలాల్లోకి చేరిన ప్లాస్టిక్ జీవ విచ్ఛిన్నం లేదా డీగ్రేడేషన్ కావడానికి వంద ఏండ్లు కూడా పట్టవచ్చని నిపుణులు హెచ్చరించడం గమనార్హం.

### మన ఏకైక భూమాతను కాపాడుకునే మార్గాలు:

ఒక పర్యావరణవేత్తకో, పర్యావరణ పరిరక్షణ సంస్థకో సంబంధించిన అంశం కాదని, ఒక రోజు మాత్రమే పాటించే విషయం కాదు ప్రపంచ పర్యావరణ దినోత్సవం అని అందరూ తెలుసుకోవాలి. మన జీవన విధానంలో ప్రతి క్షణం పర్యావరణ హితం కోరుతూ జీవన పయనం కొనసాగించాలి. పర్యావరణ కాలుష్యానికి కారణం కాకుండా చూసుకోవడంతో పాటు పౌర సమాజంలో పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన పెంచడం మన కనీస కర్తవ్యం. విద్యార్థులు, పాలసీ మేకర్స్, తల్లితండ్రులు, పౌర సమాజం కలిసి పర్యావరణాన్ని కాపాడే మహాయజ్ఞంలో భాగం కావాలి. మొక్కలు నాటడం, నాటిన మొక్కలను కాపాడడం, కార్చిచ్చులను నివారించడం, అడవుల నరికివేతను అరికట్టడం, వ్యర్థాలను తగ్గించడం, ప్రజలను చైతన్య పరచడం, హరిత ఆలోచనలకు రూపం ఇవ్వడం, విద్యాలయాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, పర్యావరణహిత జీవనశైలిని అలవర్చుకోవడం లాంటి పలు చర్యలను ప్రతి ఒక్క పౌరుడు తీసుకోవాలి.

మనదైన ఏకైక భూమాతకు హరిత చీరలు కట్టి, వాతావరణ పరిశుభ్రతను పాటించి, జల వనరులను వ్యర్థాల నుంచి రక్షించి, మన ఏకైక భూగృహాన్ని కాపాడుకుందాం. మనమనుడకు కారణమైన ధరణిని మనసుల్లో పెట్టుకొని చూసుకుందాం. మనకు మేలు చేస్తున్న పర్యావరణానికి కీడు తలపెట్టవద్దు. అన్నీ తెలుగు మన కోతిని మనమే తవ్వుకోవద్దు. మనం కూర్చున్న కొమ్మను మనమే నరుక్కోవద్దు.

# ఓపెన్ స్ట్రామ్ వాటర్ డ్రైనేజీల పరిశీలన



**జనసైన్యం సిటి**

కరీంనగర్ లోని సాయి కృష్ణ థియేటర్ ప్రాంతంలో త్వరలోనే స్లాబ్ వేయించి మూసివేస్తామన్న డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు. కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నగరంలోని ఓపెన్ స్ట్రామ్ వాటర్ డ్రైనేజీలు పూర్తిగా నిండిపోయి ప్రవహిస్తున్న నేపథ్యంలో, కరీంనగర్ లోని సాయి కృష్ణ థియేటర్ ప్రాంతంలో ఉన్న స్ట్రామ్ వాటర్ డ్రైనేజీలను బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ శ్రీ యాదగిరి సునీల్ రావు గారు స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక పరిస్థితులను, నీటి ప్రవాహాన్ని స్వయంగా పరిశీలించి. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వర్షపు నీరు సాఫీగా వెళ్లేలా మరియు స్థానిక ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు తగిన ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ముఖ్యంగా సాయి కృష్ణ థియేటర్ పరిసరాల్లో ఉన్న ఓపెన్ స్ట్రామ్ వాటర్ డ్రైనేజీల వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, త్వరలోనే ఆ డ్రైనేజీలపై స్లాబ్ (రాశ్రీఖఎ) వేయించి, వాటిని పూర్తిగా మూసివేయిస్తామని ఆయన స్పష్టం చేశారు. ప్రజలు వర్షాకాలంలో ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా ఉండేలా మున్సిపల్ యంత్రాంగం అప్రమత్తంగా పని చేస్తుందని శ్రీ యాదగిరి సునీల్ రావు గారు ఈ సందర్భంగా తెలియజేశారు. వర్షాకాలంలో స్ట్రామ్ వాటర్ డ్రైన్స్ (ౕశీతీఎ ఋవతీ సతీఖఱఅం) మరియు పెద్ద ఓపెన్ డ్రైన్స్ వద్దకు పిల్లలు వెళ్లకుండా జాగ్రత్తగా చూసుకోవాలని తల్లిదండ్రులను కోరారు. నగరంలో ఎక్కడెక్కడైతే ప్రమాదకరమైన డ్రైన్స్ ఉన్నాయో, వాటి వల్ల గతంలో ఎక్కడైతే ముంపుకు గురయ్యే పరిస్థితులు కనిపించాయో, ఆ సమస్యలన్నింటినీ త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు. ఎక్కడా కూడా ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా, డ్రైనేజ్ వాటర్ సాఫీగా వెళ్లేలా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన స్పష్టం చేశారు.

# కరీంనగర్ జిల్లా ప్రజలకు శుభవార్త






బ్యాడ్మింటన్ . టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు రంగంలో ఆసక్తిగలవారికి గంటకు 300 రూపాయల చొప్పున కోర్టును, బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు ఆటకు ఇవ్వబడును. ముందస్తు బుకింగ్ చేసుకున్న వారికి ఇవ్వబడును బుకింగ్ చేసుకోవాల్సిన

ఫోన్ నెంబర్

9246966660

## ఆట వేళలు

ఉదయం 5 గంటల నుంచి

రాత్రి 10 గంటల వరకు






మన కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో క్రీడాకారుల కోసం ప్రత్యేకంగా బ్యాడ్మింటన్. టేబుల్ టెన్నిస్ .క్యారం బోర్డు. చెస్. వంటి క్రీడలను ఇప్పుడు మన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో శిక్షణ ఇవ్వబడును. నిపుణులైన కోచులచే బ్యాడ్మింటన్. టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు వంటి క్రీడలలో శిక్షణ ఇవ్వబడును.కరీంనగర్ జిల్లా లోని విద్యార్థినీ విద్యార్థులను మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు నిపుణులైన కోచునులచే శిక్షణ ఇవ్వబడును.

### ఆట వేళలు


ఉదయం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు

ఇండోర్ స్టేడియం క్రీడాకారుల కోసం తెరిచి ఉంచబడును. కావున ఆసక్తిగల క్రీడాకారులు విద్యార్థిని విద్యార్థులు శిక్షణ కోసం మరియు ఆట ఆడుకునే అందుకోసం సంప్రదించవలసిన ఫోన్ నెంబర్.9246966660








జనచిత్రం



చంద్రమౌళి కి జన్మదిన శుభాకాంక్షలు




ప్రశ్నించే నాయకుడు బోయిన తిరుపతికి జన్మదిన శుభాకాంక్షలు



శ్రీనివాస్ కు జన్మదిన శుభాకాంక్షలు

# కరీంనగర్ లో జోరు వాన

జనసైన్యం సిటి



కరీంనగర్ లో ఒక్కసారిగా ఎండ నుంచి ఉపశమనం ప్రజలకు ఏర్పడింది ఉన్నట్టుండి గాలివాన రావడంతో వర్షం కూడా మోస్తారు కంటే ఎక్కువగానే వర్షం పడడంతో ఎండ వేడి నుంచి నగర ప్రజలకు ఉపశమనం లభించింది.

# వ్యాయామ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి..

జనసైన్యం సిటి



జిల్లాలోని వ్యాయామ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కరీంనగర్ జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్ ప్రశాంత్ రెడ్డి అన్నారు. వ్యాయామ ఉపాధ్యాయ సంఘం తెలంగాణ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నూతన జిల్లా విద్యా అధికారిగా బాధ్యతలు చేపట్టిన ఎన్ ప్రశాంత్ రెడ్డి ని పేటా టీఎస్ బాధ్యులు గురువారం కలిసి పేటా టీఎస్ డైరీ ని అందించి, పుష్పగుచ్చాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో క్రమశిక్షణకు మారుపేరుగా వ్యాయామ ఉపాధ్యాయులు నిలుస్తారన్నారు. హెచ్ఎం తర్వాత వ్యాయామ ఉపాధ్యాయులే పాఠశాల నిర్వహణ బాధ్యతను తమ భుజస్కందాలపై వేసుకొని చక్కని క్రమశిక్షణతో పాఠశాలను నడిపిస్తారన్నారు . జిల్లాలోని వ్యాయామ ఉపాధ్యాయులు కొన్ని సమస్యలను ఎదుర్కొంటున్నట్లు తన దృష్టికి వచ్చిందని ఆ సమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానని మాట ఇచ్చారు. జిల్లాలోని వ్యాయామ ఉపాధ్యాయుల సహాయ సహకారాలతో జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి క్రీడా పోటీలను ఘనంగా నిర్వహించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని పేర్కొన్నారు. ఎస్ జి ఎఫ్ పోటీల నిర్వహణలో అలాగే సీఎం కప్ పోటీల నిర్వహణలో వ్యాయామం ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని మునుమందు నిర్వహించి ఈ పోటీలకు తమ వంతు సహాయ సహకారాలను వ్యాయామ ఉపాధ్యాయులు అందించాల్సి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం తెలంగాణ అధ్యక్ష కార్యదర్శులు బాబు శ్రీనివాస్, ఆడెపు శ్రీనివాస్, కోశాధికారి డి వీర్పాల్ రెడ్డి, జిల్లా వాలిబాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గిన్నె లక్ష్మణ్, పెటా టీఎస్ జిల్లా శాఖ సభ్యులు ఆర్ నరసయ్య, ఎల్వి రమణ, బిట్ర శ్రీనివాస్, వంగపల్లి సూర్యప్రకాష్, చంద శ్రీనివాస్, డాక్టర్ శ్రీనివాస్, జిల్లా అథ్లెటిక్స్ సంఘ నిర్వహణ కార్యదర్శి ఎం చంద్రశేఖర్, వీరన్న, శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



డాక్టర్ అజయ్ కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు



పులి అజయ్ కి జన్మదిన శుభాకాంక్షలు



నరేష్ మహేశ్వరి దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు

# నగునూరి రమేష్ చారీకి విశ్వకర్మ లెజెండ్ అవార్డు




కరీంనగర్ చింతకుంట కి చెందిన నగునూరి రమేష్ చారీ కి విశ్వకర్మ లెజెండ్ అవార్డు -2026 దక్కింది.విశ్వకర్మ నాలెడ్జి సెంటర్ దశాబ్ది ఉత్సవాలలో భాగంగాహైదరాబాద్ బాగ్ లింగంపల్లి లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రశీ లో నిర్వహించిన ప్రత్యేక ప్రోగ్రాంలో నగునూరి రమేష్ చారీ కి విశ్వకర్మ లెజెండ్ అవార్డు ను ప్రధానం చేశారు. విశ్వకర్మ నాలెడ్జి సెంటర్ వ్యవస్థాపకులు విశ్వనాథుల పుష్ప గిరి , కమిటీ సభ్యులు, ముఖ్య అతిథులు గా విచ్చేసిన ఏసీపి, కిరణ్ కుమార్ , అడిషనల్ కలెక్టర్ వెంకటచారీ చేతుల మీదుగా నగునూరి రమేష్ చారి ఈ పురస్కారం అందుకున్నారు. ఈ అవార్డు దక్కిన సందర్భంగా రమేష్ చారి విశ్వకర్మ లెజెండ్ అవార్డు రావడం గర్వంగా, సంతోషం గా ఉందన్నారు. “భారతదేశం లోనే కరీంనగర్ సిల్వర్ పిలిగ్రీ హ్యాండీక్రఫీ కళకు ఓ ప్రత్యేక గుర్తింపు ఉందని, ఆ దిశలోనే ఈ కళ ను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గుర్తించి , ప్రోత్సహించారన్నారు. ఈ అవార్డు తన పట్ల మరింత బాధ్యతను పెంచిందని , విశ్వకర్మల అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

# పునాది విద్యకు నూతన దిశగా ప్రీ-ప్రైమరీ పాఠశాలలు



**జనసైన్యం సిటి**

2025-26 విద్యా సంవత్సరంలో జిల్లాలో 22 ప్రీ-ప్రైమరీ పాఠశాలలు ప్రారంభించగా, 2026-27 విద్యా సంవత్సరంలో మరో 58 ప్రీ-ప్రైమరీ పాఠశాలలను ప్రారంభిస్తున్నట్లు కరీంనగర్ జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ ఎన్. ప్రశాంత్ రెడ్డి తెలిపారు.3 సంవత్సరాలు నిండిన చిన్నారులకు ఆటల ద్వారా, ఆనందభరిత వాతావరణంలో బోధన అందించి, వారి విద్యాభ్యాసానికి బలమైన పునాది వేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. ప్రీ-ప్రైమరీ పాఠశాలల్లో చిన్నారుల అభిరుచులకు అనుగుణంగా బొమ్మలు, టెడ్డీ బేర్లు, విద్యా సంబంధిత ఆట వస్తువులు, ఆకర్షణీయమైన గోడ చిత్రాలు, గ్రీన్ మ్యాట్లు, గ్రీన్ బోర్డులు, ప్రత్యేక లెర్నింగ్ కార్నర్లు ఏర్పాటు చేయబడతాయని తెలిపారు. ప్రతి పాఠశాలలో ఒక ఉపాధ్యాయురాలు మరియు ఒక ఆయమ్మ సేవలు అందుబాటులో ఉంటాయని చెప్పారు.ఈ పాఠశాలల ద్వారా చిన్నారుల్లో పాఠశాల పట్ల ఆసక్తి పెరగడంతో పాటు ప్రాథమిక విద్యకు అవసరమైన నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయని, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు పెరుగుతాయని ఆయన పేర్కొన్నారు. అలాగే తల్లిదండ్రులపై పడే ఆర్థిక భారం కూడా గణనీయంగా తగ్గుతుందని తెలిపారు.ఈ కార్యక్రమం నాణ్యంగా అమలు కావడానికి విద్యాశాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షణ నిర్వహిస్తారని తెలిపారు.కరీంనగర్ జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ ఎన్. ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ, “ప్రీ-ప్రైమరీ పాఠశాలలు చిన్నారుల భవిష్యత్తుకు బలమైన పునాదులు వేస్తాయి. ప్రతి తల్లిదండ్రి తమ 3 సంవత్సరాలు నిండిన పిల్లలను సమీప ప్రభుత్వ ప్రీ-ప్రైమరీ పాఠశాలలో చేర్పించి ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలి” అని పిలుపునిచ్చారు.

“నేడు బలమైన పునాది - రేపటి ఉజ్వల భవిష్యత్తు”

# యువత భవిష్యత్తును తీర్చిదిద్దడమే లక్ష్యం

యువతలో నాయకత్వ లక్షణాలు, సాంకేతిక నైపుణ్యాలు, ప్రపంచ స్థాయి అవకాశాలపై అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ హుస్నాబాద్‌లో గురువారం యువత భవిష్యత్తును తీర్చిదిద్దడం అనే అంశంపై నిపుణుల ఉపన్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి అమెరికాలోని అయోవా రాష్ట్రం వెస్ట్ డెస్ మొయిన్స్‌కు చెందిన కృష్ణ ఇంజినీరింగ్ కన్సల్టెంట్స్, ఇన్‌క్ సంస్థ అధ్యక్షులు, ఎన్‌ఆర్‌ఐ గోపాల్ టి.కె. కృష్ణ ముఖ్య వక్తగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేగంగా మారుతున్న ప్రపంచంలో ఇంజినీరింగ్ విద్యార్థులు కేవలం సాంకేతిక పరిజ్ఞానానికే పరిమితం కాకుండా కమ్యూనికేషన్ నైపుణ్యాలు, సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని సూచించారు. ప్రపంచవ్యాప్తంగా అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకునేందుకు నిరంతర అభ్యాస దృక్పథం అవసరమని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. తిరుపతి రెడ్డి, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. శాతవాహన విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ యు. ఉమేష్ కుమార్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి. సతీష్ కుమార్ ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, విద్యార్థులను ప్రపంచ స్థాయి సవాళ్లకు సిద్ధం చేసే ఇటువంటి కార్యక్రమాలు ఉన్నత విద్యా




సంస్థలకు గౌరవాన్ని తీసుకువస్తాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉన్నత విద్యాసంస్థలు యువత ప్రతిభను వెలికితీయడంలో, వారిని భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తాయని ప్రముఖులు అభిప్రాయపడ్డారు. పరిశ్రమలు, అంతర్జాతీయ అవకాశాలు మరియు విద్యా రంగాల మధ్య వారధిగా నిలిచే నిపుణుల ఉపన్యాసాలు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు పాల్గొని ముఖ్య వక్తతో ప్రత్యక్షంగా సంభాషిస్తూ తమ కెరీర్ ప్రణాళికలు, వృత్తిపరమైన అభివృద్ధి, ఇంజినీరింగ్ మరియు సాంకేతిక రంగాల్లోని అవకాశాలపై విలువైన అవగాహన పొందారు. నాణ్యమైన విద్య, నిపుణుల మార్గదర్శకత్వం ద్వారా విద్యార్థులను శక్తివంతం చేసి వారి భవిష్యత్తును మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు కళాశాల కట్టుబడి ఉందని నిర్వాహకులు తెలిపారు.

# రన్నింగ్ కాలమ్

హైద్రాబాద్ భూములకు
మళ్ళీ మొలిచిన రెక్కలు
మిడిల్ క్లాస్ ప్రజలకు
చుక్కలు చూపిస్తున్న లెక్కలు

అంతకంతకు విస్తరిస్తున్న
మహానగర పరిమాణం
ఊహకు అందడం లేదు
భవిష్యత్తు పరిణామం



-పెనుగొండ బసవేశ్వర్..

## ప్రత్యేక టెట్ సరే, మరి సిలబస్ మార్పు, క్వాలిఫైయింగ్ మార్క్స్ తగ్గింపు సంగతేంది?

**మానేటి ప్రతాపరెడ్డి.**



**జనసైన్యం సిటి**

ఇన్-సర్వీస్ టీచర్లకు ఏటా రెండు ప్రత్యేక TETs నిర్వహించడానికి ఉత్తర్వులు జారీ చేయడం ఉపాధ్యాయులకు సంతోషం కలిగించే వార్తే. ఈ ఉత్తర్వులతో ఉపాధ్యాయులకు మరో నాలుగు సార్లు అదనంగా టెట్ రాసుకునే విలువైన అవకాశం లభించనుంది. 31 ఆగష్టు, 2028 లోగా టెట్ పాస్ కాని టీచర్లను నిర్బంధంగా రిటైర్మెంట్ చేయించనున్న విషమ పరిస్థితుల్లో స్పెషల్ ఎజాం నిర్వహించడం అందరికీ ఊరట కలిగించేదే. ఉపాధ్యాయుల ఆందోళనను పరిగణనలోకి తీసుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం సానుకూల ఉత్తర్వులు జారీ చేయడం ముమ్మాటికీ హర్షణీయమే. మరి, Qualifying Marks తగ్గించడం, బోధించే సబ్జెక్టుకు అనుగుణంగా సిలబస్‌లో మార్పులు చేయడంపై ప్రభుత్వం దృష్టి పెట్టకపోవడంపై ఎజు రాయనున్న ఉపాధ్యాయులకు ఆందోళన కలిగిస్తోంది. హిందీ సబ్జెక్టు బోధించే హిందీ స్కూల్ అసిస్టెంట్లకు సోషల్ సిలబస్ పెట్టడం ఎంత వరకు సమంజసం? బయాలోజి బోధించే సైన్స్ టీచర్లకు Maths సిలబస్ ఉండడంలో ఔచిత్యం ఏమైనా ఉందా? ఎవడో తలకు మాసినోడు... ఎప్పుడో పెట్టిన అడ్డదిడ్డమైన సిలబస్‌నే ఇంకా కొనసాగించడంలో అర్థం లేదు. వెంటనే సిలబస్ మార్చాలి. బోధించే సబ్జెక్టు ప్రాతిపదికగా టెట్ సిలబస్ ఉండాలి. అదే విధంగా టెట్ క్వాలిఫైయింగ్ మీుతీనెం... ముఖ్యంగా జనరల్ కేటగిరీ వారికి ప్రస్తుతం 60 శాతంగా ఉంది. దీనిని 50 శాతానికి తగ్గించాలి. బీసీ కేటగిరీ ప్రస్తుత ఉన్న 50 శాతం ఉన్న క్వాలిఫైయింగ్ Marks ని 45.5 శాతానికి తగ్గించాలి. ఈ విషయంలో బీహార్ రాష్ట్రాన్ని పరిగణనలోకి తీసుకోవాలి. ఇప్పటికే పలు ఉపాధ్యాయ సంఘాలు ఈ విషయాన్ని సీఎం దృష్టకి తీసుకొని వెళ్లాయి. సీఎం సత్వరం స్పందించాలి. సానుకూల నిర్ణయం తీసుకోవాలి.

## ప్రగతి ప్రణాళిక ప్రత్యేక గ్రామ సభలు



**జనసైన్యం సిటి**

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లోని అయా గ్రామ పంచాయతీ.కార్యలయలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో ప్రత్యేక గ్రామ సభలు గురువారం నిర్వహించారు.వర్షాకాల ముందస్తు చర్యలు తీసుకోవడం, ఘన వ్యర్థాల నిర్వహణ సాలిడ్ వెస్ట్ మేనేజ్మెంట్ 2026 నిబంధనలు వాటి పై చర్చ,జల సంరక్షణ - మన సంరక్షణ, వన మహోత్సవం పర్యావరణ పరిరక్షణ, సురక్షితమైన త్రాగు నీరు,ఎల్నినో కారణముగా వ్యవసాయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, మహిళా సంరక్షణ పై అవగాహన ,జాగ్రత్తగా గమ్యం చేరుకోవడం అంశాల పైన ప్రజలందరికీ అవగాహన కల్పించడం కోరకు అన్ని అంశాలను చదివి వాటి పైన చర్చించి తీర్మానించడం జరిగింది. అమ్మక్కపేట, కోమటికొండపూర్ గ్రామాలలో ఎంపిడిఓ సిహెచ్ గణేష్ మాట్లాడుతూ శానిటేషన్, సురక్షితమైన త్రాగు నీరు మరియు పరిశుభ్రత ల పైన అవగాహన కల్పించారు, తహశీల్దార్ వర ప్రసాద్ మాట్లాడుతూ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్, ఎలెక్షన్ ఓటర్ ప్రక్రియ పైన వివరించారు ఎస్ ఐ నవీన్ మాట్లాడుతూ మహిళా సంరక్షణ,పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ లు కాశీరెడ్డి భాస్కర్, కొప్పెల పద్మజ, పంచాయతీ కార్యదర్శి సరిత, సోనీ, ఉప సర్పంచ్ లు వార్డు సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్ర ప్రాంగణంలో హరితహారం

**జనసైన్యం సిటి**



జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని ఆయా గ్రామాలలో అంగన్వాడీ కేంద్రాల వద్ద గురువారం అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ టీచర్లు అంగన్వాడీ కేంద్రాల వద్ద హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించి మొక్కలు నాటి వాటి సంరక్షణ చర్యలను చేపట్టారు. అంగన్వాడి కేంద్రాలలో తమ పిల్లలను పంపించాలని అంగన్వాడి టీచర్లు గ్రామస్తులను కోరారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచ్ లు, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# ట్రంప్ తీరుతో అమెరికా ప్రతిష్ఠ పతనం



డాక్టర్.కోలాహలం రామ్ కిశోర్

దోనాల్డ్ ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత ప్రపంచ రాజకీయాల్లో స్థిరత్వం కన్నా గందరగోళమే ఎక్కువగా కనిపిస్తున్నదన్న విమర్శలు పెరుగుతున్నాయి. ఒక అగ్రరాజ్యాధినేత మాట్లాడే ప్రతి మాటకు అంతర్జాతీయ ప్రాధాన్యత ఉంటుంది. కానీ ట్రంప్ విషయంలో మాత్రం ఈ ప్రామాణికత పూర్తిగా దెబ్బతిన్నదనే అభిప్రాయం ప్రపంచవ్యాప్తంగా బలపడుతోంది. ఉదయం చెప్పిన మాటను సాయంత్రం మార్చడం, ఒక రోజు తీసుకున్న నిర్ణయాన్ని మరుసటి రోజు తిరస్కరించడం, మిత్రదేశాలపై అవమానకర వ్యాఖ్యలు చేయడం, ప్రపంచ ఆర్థిక వ్యవస్థను కుదిపేసేలా టారిఫ్ విధానాలు ప్రకటించడం...ఇవి అన్నీ కలిసి ట్రంప్ నాయకత్వంపై తీవ్ర అనుమానాలు రేకెత్తిస్తున్నాయి.

అమెరికా చరిత్రలో ఎందరో వివాదాస్పద అధ్యక్షులు ఉన్నప్పటికీ, వ్యక్తిగత ప్రవర్తన, అనుచిత వ్యాఖ్యలు, అవమానకర భాష, రాజకీయ అస్థిరత పరంగా ట్రంప్ స్థాయి ప్రత్యేకంగా దిగజారిన స్థితిగా నిలిచిపోయిందని అనేక అంతర్జాతీయ పత్రికలు వ్యాఖ్యానించాయి. బ్రిటన్‌కు చెందిన "ది గార్డియన్", అమెరికా "న్యూయార్క్ టైమ్స్", "వాషింగ్టన్ పోస్ట్", ఫ్రాన్స్‌కు చెందిన "లె మోండ్" వంటి పత్రికలు ట్రంప్ విదేశాంగ విధానాన్ని "అనిశ్చిత రాజకీయాలు"గా అభివర్ణించాయి. కొంతమంది విశ్లేషకులు "అమెరికా అధ్యక్ష పదవి ఒక రియాలిటీ షోగా మారిపోయింది" అని కూడా వ్యాఖ్యానించారు.

ప్రత్యేకంగా టారిఫ్ యుద్ధాలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపాయి. చైనా, యూరోపియన్ యూనియన్, మెక్సికో, కెనడా వంటి దేశాలపై భారీ సుంకాలు విధిస్తూ ట్రంప్ తీసుకున్న నిర్ణయాలు అంతర్జాతీయ మార్కెట్లలో అస్థిరతను పెంచాయి. ప్రపంచ వ్యాప్తంగా స్టాక్ మార్కెట్లు పలుమార్లు కుదేలయ్యాయి. ప్రపంచ వాణిజ్య సంస్థ నిబంధనలను కూడా అమెరికానే ఉల్లంఘిస్తోందన్న విమర్శలు వచ్చాయి. అమెరికాలోనే ధరలు పెరిగి, వినియోగదారులపై అదనపు భారం పడింది. అనేక అమెరికన్ వ్యాపారవేత్తలు కూడా ట్రంప్ విధానాలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. "వాల్ స్ట్రీట్ జర్నల్" ఒక సంపాదకీయంలో "టారిఫ్‌లు అమెరికాను బలపరచడం కాదు, ఒంటరిచేస్తున్నాయి" అని వ్యాఖ్యానించడం గమనార్హం.

ట్రంప్ విదేశాంగ విధానం మరింత వివాదాస్పదంగా మారింది. నాటో దేశాలపై పదేపదే విమర్శలు చేయడం, కెనడా, జర్మనీ,



ఫ్రాన్స్ వంటి చిరకాల మిత్రదేశాల నాయకులను బహిరంగంగా అవమానించడం వల్ల అమెరికా నాయకత్వంపై నమ్మకం దెబ్బతింది. ఒకప్పుడు అమెరికాను విశ్వసించిన దేశాలు ఇప్పుడు జాగ్రత్తగా వ్యవహరిస్తున్నాయి. అవసరాల కోసం సంబంధాలు కొనసాగిస్తున్నా, వారికి ట్రంప్ మాటలపై నమ్మకం లేదని యూరోపియన్ దౌత్యవేత్తలు పరోక్షంగా వ్యాఖ్యానిస్తున్నారు.

ఇజ్రాయెల్-ఇరాన్ ఘర్షణలో ట్రంప్ వైఖరి అమెరికాకు మరో పెద్ద సమస్యగా మారింది. ఇజ్రాయెల్‌కు అంధ మద్దతు ఇవ్వడం వల్ల అమెరికా మధ్యప్రాచ్యంలో తటస్థత కోల్పోయిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇరాన్‌పై కఠిన వైఖరి తీసుకోవడం, యుద్ధోన్మాద ప్రకటనలు చేయడం వల్ల చమురు ధరలు పెరిగాయి. ప్రపంచ ఆర్థిక పరిస్థితులు మరింత గందరగోళానికి గురయ్యాయి. అమెరికా సైనిక వ్యయాలు కూడా పెరిగాయి. "సీఎన్ఎన్", "బీబీసీ" వంటి మీడియా సంస్థలు "ట్రంప్ విదేశాంగ విధానం ప్రపంచాన్ని మరింత ప్రమాదకర దిశలో నెడుతోంది" అని విశ్లేషించాయి.

ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో ట్రంప్ సంబంధాలు కూడా ఇటీవల ఉద్రిక్తంగా మారినట్లు పాశ్చాత్య మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. ఒకప్పుడు పరస్పరం పొగడ్తలు చేసుకున్న ఈ ఇద్దరు నేతల మధ్య ఇప్పుడు వ్యూహాత్మక విభేదాలు పెరిగాయని విశ్లేషకులు చెబుతున్నారు. ట్రంప్ మాటలను నెతన్యాహు పట్టించుకోవడం లేదన్న అభిప్రాయాలు కూడా వ్యక్తమవుతున్నాయి. దీనివల్ల అమెరికా అంతర్జాతీయ ప్రతిష్ఠ మరింత దెబ్బతిన్నదని విమర్శకులు అంటున్నారు.

ట్రంప్ వ్యక్తిగత ప్రవర్తన కూడా తీవ్ర విమర్శలకు గురవుతోంది. రాజకీయ ప్రత్యర్థులపై, మహిళలపై, వలసదారులపై, ముస్లింలపై, మీడియాపై ఆయన ఉపయోగించిన భాషను అనేక మానవ హక్కుల సంస్థలు ఖండించాయి. "హేట్ పాలిటిక్స్", "డివైడింగ్ అమెరికా", "పొలిటికల్ బుల్లీ" వంటి పదజాలంతో అమెరికన్ మీడియా పలుమార్లు ట్రంప్‌ను విమర్శించింది. ప్రపంచవ్యాప్తంగా సోషల్ మీడియాలో ట్రంప్‌పై జోక్స్, మీమ్స్, కార్టూన్లు విస్తృతంగా వైరల్ అవుతున్నాయి. కొందరు ప్రముఖ కార్టూనిస్టులు ట్రంప్‌ను "అణ్వాయుధాలు పట్టుకున్న జోకర్"గా చిత్రీకరించడం అతని అంతర్జాతీయ ఇమేజ్ ఎంతగా దిగజారిందో సూచిస్తోంది.

అమెరికా లోపల కూడా ట్రంప్‌పై నిరసనలు ఆగడం లేదు. విద్యార్థులు, కార్మిక సంఘాలు, మహిళా సంఘాలు, వలస హక్కుల సంస్థలు, మేధావులు సైతం నిరంతరం ఆందోళనలు నిర్వహిస్తున్నాయి. అనేక సర్వేలలో ఆయన ప్రజాదరణ పతనం దిశగా పడిపోతున్నట్లు తెలుస్తోంది. అమెరికా ప్రజాస్వామ్య వ్యవస్థను బలహీనపరుస్తున్న నాయకుడిగా ట్రంప్‌ను పలువురు మాజీ అధికారులు అభివర్ణించారు. కొందరు మాజీ సైనికాధికారులు కూడా ఆయన నిర్ణయాలు అమెరికా భద్రతకు ముప్పు కావచ్చని హెచ్చరించారు.అమెరికా అధ్యక్ష పదవి ప్రపంచానికి ఒక విలువ, ఒక నైతిక ఆధిపత్యం, ఒక రాజకీయ స్థిరత్వానికి ప్రతీకగా ఉండేది. కానీ ట్రంప్ కాలంలో అది వ్యక్తిగత అహంకారం, రాజకీయ ప్రతీకారం, అనుచిత నిర్ణయాల వేదికగా మారిపోయిందన్న విమర్శలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ప్రపంచ దేశాలు ఇప్పుడు అమెరికా మాట కంటే అమెరికా చర్యలపై ఎక్కువ అనుమానంతో చూస్తున్నాయి. ఒకప్పుడు ప్రపంచానికి మార్గదర్శకత్వం వహించిన అమెరికా, ఇప్పుడు తన అధ్యక్షుడి ప్రవర్తన కారణంగా విమర్శల కేంద్రంగా మారడం ఆ దేశ ప్రజాస్వామ్య చరిత్రలో ఒక విషాదకర పరిణామంగా చెప్పుకోవాలి.

# సామాజిక ఎదుగుదల లేని కుటుంబాలు ఒక తరం వెనుకబడి పోతాయి.



వడ్డేపల్లి మల్లేశం

**ఆస్తులు సంపదలు మాత్రమే కాదు సామాజిక కుటుంబ బంధాలు ఆర్థిక వ్యవహారాలలో ప్రవేశం కూడా ముఖ్యమే కదా!**

**వెలివేయబడితే ... మనభాధ్యత ఏది..?**

కోట్ల ఆస్తులు వివిధ రకాల సంపదలు ఉన్నప్పటికీ అనారోగ్యవంతులైనటువంటి కోటీశ్వరుల కంటే పూరి గుడిసెలో ఉన్నటువంటి ఆరోగ్యవంతులైన పేదవాళ్లు ఎక్కువ సుఖపడతారు జీవించనంత కాలం హాయిగా ఆనందంగా జీవిస్తారు, సంపదల తేడే కావచ్చు కానీ ఆరోగ్యానికి ఇవేవీ పట్టవు. ఇంత క్రియాశీలకమైన బావ వైవిధ్యము తేడా ఉండడం వల్లనే ఈ వాక్యం సుమారు 50 సంవత్సరాల క్రితం రెండవ మూడవ తరగతి పాఠ్య పుస్తకంలో తొలి వాక్యంగా ముద్రించబడినట్లు నాకు ఇప్పటికీ జ్ఞాపకం. ఇందులో ఎంత వాస్తవం ఉందో సామాజిక సంబంధాలు బలంగా కలిగి ఉండి పేదరికంతో కునారెల్లి పోయినా కూడా ఎక్కువ ఆనందంగా సంతోషంగా జీవించలేరు సంబంధాలు లేకుండా తమ కు తామే అంకితమై సంపాదన చూసుకొని మురిసిపోయే వారి కంటే అనే దానిలో కూడా అంతే అర్థం దాగి ఉంది .

ఆరోగ్యమే మహాభాగ్యము, తృప్తిని మించిన ధనము లేదు, ఇల్లు అలుకగానే పండుగ కాదు, పేదవాని కోపం పెదవికి చేటు కాదు కలవాడి పదవికి చేటు, సంతోషం సగము బలము అనే సామెతల్లో ఎంత నిండు అర్థం ఉందో అదే మాదిరిగా సామాజిక సంబంధాలను కొనసాగించకుండా కుటుంబ బంధాలకు కూడా దూరమై తోటి మనిషిని సాటి మనిషిగా చూడకుండా స్వార్థపు ఆలోచనలతో ఇంటికే పరిమితమైన వాళ్ళ జీవితం కూడా ఒకరకంగా వెలివేయబడినట్లే అనడంలో సందేహం లేదు.

ఒక కుటుంబానికో ఒక వర్గానికో సంబంధించిన అంశం కాదు ఇది. మానవ సామాజిక జీవన పరిణామ క్రమంలో తమ కుటుంబ ఎదుగుదల ఎంత ముఖ్యమో ఇతర కుటుంబ సంబంధాలను కొనసాగించడం, మానవ సంబంధాలలో మరింత దూసుకుపోవడం, అంతిమంగా సామాజిక పరంగా పరిణతి సాధించి తమకంటూ ఒక స్థానాన్ని పదులపరుచుకోవడం కూడా అంతే ముఖ్యం. అలాంటిదే నిజమైన జీవితం అందుకే అరిస్టాటిల్ మానవుడు సంఘజీవి అన్న మాటకు ఇదే కదా అర్థం. ఆదిమ కాలంలో కుటుంబ బంధాలు లేని సమయంలో కూడా మాటలు రాకపోయినా సైగల ద్వారా తమ చేష్టలను స్పష్టపరుచుకున్న కాలంలో కూడా కొంత సంబంధాల కొనసాగింపుకు ఆశపడినట్లుగా మనకు అర్థమవుతూ ఉంటే ఆధునిక కాలంలో ఉన్నత విద్యార్హతలను కలిగి ఉండి, సంపద ఇబ్బడి ముబ్బడిగా ఉండి, ఏ ఇతర కారణాల వలన దురహంకారపూరితులై తమకు తామే గొప్పవాళ్ళు అని విర్రవీగే లక్షణం ఎప్పుడైతే మానవుడిలో రంగ ప్రవేశం చేసిందో అప్పుడే బంధాలు విచ్ఛిన్నమైపోయాయి. డబ్బున్నంత మాత్రాన పేదవాళ్లతో ఇతర సమాజంతో సంబంధం లేకుంటే బతకగలమ నుకోవడం మూర్ఖత్వం. కాయకష్టం చేసి, చెమటవడిసి, ఉత్పత్తులు పెంచి, నిర్మాణాలలో పాల్గొంటున్న వాళ్లంతా కూడా పేద వర్గాలే అనే సోయి మరిచిపోకూడదు. అన్ని సందర్భాలలో డబ్బు మాత్రమే సరిపోదు. సేవ, శ్రమ, సహకారము, ప్రోత్సాహము, ఓర్పు, స్వయంగా పాల్గొనడం వంటి అశీ శాలు కూడా ఇమిడి ఉంటాయి. అందుకే తోటి మనిషిని సాటి మనిషిగా చూడాలి అని మన పెద్దలు సమాజ నిర్మాణానికి సంబంధించినటువంటి మౌలిక సూత్రాన్ని చెప్పి ఏనాడో ప్రోత్సహిస్తే ఆ ప్రధానమైన సూత్రాన్ని మరిచి తోటి మనిషిని అసహ్యించుకుంటూ, అన్నింట్లో తాను గొప్ప వాడినని విర్రవీగుతూ, చివరికి అవమానాల పాలవుతు, ఒంటరిగా మిగిలిపోతున్నాడు. చనిపోయి శవమైతే కూడా పీనుగు మోయడానికి నలుగురు కూడా లేని దౌర్భాగ్య పరిస్థితులకు దిగజారుతున్నాడు అంటే మనం అర్థం చేసుకోవచ్చు సామాజిక సంబంధాలు లేకుంటే ఎంత దుర్గతి పడుతుందో !



**సంబంధాలను కొనసాగించలేకపోతుండ్రు ఎందుకు?**

ఈ రకానికి సంబంధించిన వారు సహజంగా అసూయపర్లు, ఇతరుల పురోగతిని తట్టుకోలేని వాళ్లు, తమ వ్యక్తిగత అవ లక్షణాలను మిగతా సమాజం చూడకుండా దాచుకోవడానికి ఇష్టపడేవాళ్లు, సామాజిక లక్షణాలకు భిన్నమైన పద్ధతిలో ఒంటరితలంగా బతకడానికి సిద్ధపడిన వాళ్లు, నేరాన్ని అంగీకరించరు, ఎంతకైనా తెగిస్తారు కనుక ఎక్కడ పరువు పోతుందోనని సామాజిక సంబంధాలను అంతగా కలిగి ఉండరు. హింస ప్రవృత్తి, మానసిక వైకల్యం, కోపము, అసూయ ద్వేషాలు ఇలాంటి వాళ్లకు మెండుగా ఉంటాయి. కనక వీళ్ళు ఇతరులతో పోల్చుకోవడానికి కలిసి ఉండడానికి ఇష్టపడరు కూడా. కానీ ఇలాంటి కుటుంబాలు వందలు వేలు లక్షల సంఖ్యలో ఉంటాయి సమాజంలో ఇలాంటి కుటుంబాల పట్ల మిగతా సమాజం జాగ్రత్తగా ఉండడంతో పాటు అవసరమైన సందర్భంలో కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం కూడా ఉంటుంది. ఎందుకంటే వీళ్ళు ప్రమాదకారులుగా ఇతరులకు నష్టం కలిగించే వాళ్ళుగా మిగిలిపోతారు. సహ సంబంధం లేకపోయినా పరవాలేదు కానీ హాని చేయాలనే దుస్సాసము, దుస్సంకల్పము, కుట్ర కుతంత్రాలు కలిగి ఉండడం మిగతా సమాజానికి ప్రమాదకరం కదా! ఇలాంటి సందర్భాలలో జరుగుతున్నదే హత్యలు, అత్యాచారాలు, దాడులు, గృహ దానాలు, ఆత్మహత్యలు, హింస మొదలైనవి ఇలాంటి సన్నివేశాలు ఆ కుటుంబాల వరకు మాత్రమే పరిమితం కాకుండా మిగతా సమాజాన్ని కూడా ప్రభావితం చేయడం వలన కూడా మంచి వాళ్ళు కూడా చెడ్డవాలుగా మారిపోయే ప్రమాదం ఉంది. ఇది బాధాకరమైన విషయం. అందుకే మెరుగైన సమాజాన్ని నిర్మించాలన్న, ఆరోగ్యవంతమైన సమాజాన్ని సాధించాలనుకున్న సంబంధాలు బలంగా ఉండడం ఆ సంబంధాలు కూడా ఆరోగ్యకరమైన సంబంధాలు చాలా అవసరం. నైతిక విలువలు, ఆధ్యాత్మిక విలువలు, మానవీయ విలువలు, బలమైన కుటుంబ భావన, గౌరవమర్యాదలు, ప్రేమానురాగాలు కలిగి ఉండడం ద్వారా ఇలాంటి ఆటంకాలకు అక్రమ సంబంధ బాంధవ్యాలకు అడ్డుకట్ట వేయవచ్చు. ఇప్పటికీ కొన్ని కుటుంబాలు పల్లెటూర్లలో పట్టణాలలో



వెలివేయబడినట్లు మిగతా సమాజంతో సంబంధం లేకుండా ఉన్నట్లు ప్రచారంలో ఉంటాయి. మానసిక సహజ ప్రవృత్తి కొంత కారణమైతే సహవాస దోషము, ఆధునిక ప్రసార మాధ్యమాలు, టీవీ ప్రసారాలు సినిమాలు సెల్ ఫోన్ లోని మిగతా కార్యక్రమాలు కూడా మనుషులను ఆ రకంగా గి రిగేసుకొని బతికే లాగా తయారు చేస్తున్నవి. అంతటితో ఆగకుండా రకరకాల ఆటలు ఆడడం, అప్పులు చేయడం, అప్పులు పెంచి చెల్లించలేని పరిస్థితిలో చివరికి ఆత్మహత్యలకు పాల్పడడం, లేదా హత్యలకు దిగజారడం, కుటుంబాలకు కుటుంబాలే బలిగావడం, ఇల్లు యావదాస్తిని అమ్మి అప్పులు చెల్లించడం వంటి సంఘటనలను మనము విద్యావంతులైన కుటుంబాలతో సహా పేద ఇళ్లలో కూడా కళ్ళారా చూస్తూ ఉన్నాం. ఇది మిగతా సమాజానికి కూడా తాకే అవకాశం ఉంటుంది .

మానవ అవసరాలు అని ప్రధానంగా నిర్వచించుకున్న కూడు గూడు గుడ్డ మాత్రమే సరిపోవు. కాలానుగుణంగా మనిషి అవసరాలు నాగరికతకు సంబంధించినటువంటి అంశాలు మారుతూ ఉంటాయి. వాటితో పాటు విద్య స్నేహము ఆలోచన వివేచన మంచివారి స్నేహము నీతి పుస్తకాలు చదవడం పెద్దల మాట వినడం సభలు సమావేశాలకు హాజరు కావడం మానవీయ అవసరాలు పరిష్కారాలను ఆలోచించడం వల్లించడం వర్ణించడము తెలుసుకోవడం అన్నీ కూడా జీవితంలో బాగాలే. నువ్వేం తింటున్నావ్? ఏ నీడలో బతుకుతున్నావ్? ఏ బట్టలు కడుతున్నావు? అనేది ఇవాళ ప్రధానం కానే కాదు కానీ ఏ రకంగా సమాజంలో జీవిస్తున్నావు? ఏ రకమైన మానవీయ విలువలతో సామాజిక హోదా అనుభవిస్తున్నావు? ఇతర ప్రపంచానికి ఏమైనా దారి చూపగలవా? ఆదర్శంగా జీవించగలవా? అనేది కొ లమానంగా మిగిలిపోయింది. ఇలాంటి పరిస్థితులలో కామన్ సెన్స్ లేకుండా వికృత పద్ధతిలో విషమ ఆలోచనలతో అసమ ఆలోచనలతో అసూయ ద్వేషాలనుతో గూడు కట్టుకున్న మానవులు స్త్రీ పురుషులు ఎవరైనా సమాజానికి విద్రోహం తలపెట్టే వాళ్లే చివరికి కుటుంబానికి కూడా.

**నిరుత్సాహం పనికి రాదు:**

ఆర్థిక అసమానతలతో కూడుకున్న సమాజం కంటే అమానవీయ విలువలతో కూడుకున్న కుటుంబాలు సమాజానికి పెద్ద ప్రమాదకరం. ఎక్కడి వాళ్ళు అక్కడ అడ్డగించడమే కాదు కట్టడి చేయాలి, వెలివేయాలి, కఠిన శిక్షలు విధించాలి, సంస్కరణలు తీసుకురావాలి, అంతిమంగా వాళ్లను మనుషులుగా మార్చాలి, అదే మన లక్ష్యం అయి ఉండాలి. “” మన చుట్టూ ఉన్న సమాజంలో అత్యంత పేదవాళ్లు దయనీయ స్థితిలో బతుకుతున్న వాళ్ళు కూడు గుడ్డకు నోచని వాళ్లు, వీధుల వెంట తిరిగాడుతున్న వాళ్లు కనిపిస్తూ ఉంటారు. కానీ వాళ్లలో నైతిక విలువలు, స్వయంకృషి, హాని చేయని తత్వం స్పష్టంగా కనబడతాయి. అలాంటి వాళ్లను మనం ఆదరించము, కనుకరించము, విలువి య్యము, వాళ్లను అల్పంగా హీనంగా చూస్తాం, అదే మన దగ్గర ఉన్నటువంటి మూర్ఖత్వం. విజ్ఞతగా జీవించడం అంటే పెద్దపెద్ద పట్టాలతో బతకడం కాదు, తోటి మనిషిని సాటి మనిషిగా చూడగలిగే సంస్కారాన్ని అలవర్చుకోవడం అలాంటి వాళ్లకు అవకాశాన్ని కల్పించడం, సహకరించడం, ప్రోత్సహించడం. ఇవాళ ఈ అసమానతలతో అంతరాలతో కూడుకున్న వ్యవస్థలో అలాంటి సహకారం చాలా అవసరం. బుద్ధి జీవులుగా, మేధావులుగా, మానవతావాదులుగా మనం ఉన్న ప్రతి చోట నిరంతరం ఆలోచించాలి. పాలకులకు కనువిప్పు కలిగించాలి. పెట్టుబడిదారులకు సోయి తేవాలి. మానవతా విలువలకు అతీతమైనది ఈ ప్రపంచంలో ఏదీ లేదని రుజువు చేయాల్సిన అవసరం ఉంది. అప్పుడే మనం అనుకున్న లక్ష్యం నెరవేరి సమ సమాజం సాధ్యమవుతుంది. అసమానతలు తొలగి మనిషిని సాటి మనిషిగా చూసే మానవీయ కోణం ఆవిష్కృతం అవుతుంది.”””

## అవినీతి నిరోధక శాఖలో నియామకాలు నేరుగా చేపట్టాలి

### అడ్వకేట్,మాజీ కార్పొరేటర్ ఏ.వి. రమణ.



**జనసైన్యం సిటి**
తెలంగాణ రాష్ట్ర అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ)లో అధికారులను పోలీసు శాఖ నుంచి డిప్యూటేషన్ ద్వారా కాకుండా నేరుగా నియమించి, కానిస్టేబుల్ నుండి ఉన్నత స్థాయి అధికారుల వరకు ప్రత్యేక కేడర్‌ను ఏర్పాటు చేయాలని అడ్వకేట్, మాజీ కార్పొరేటర్ ఏ.వి. రమణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాసిన లేఖ ద్వార విజ్ఞప్తి చేశారు.ప్రస్తుతం ఏసీబీలో పనిచేస్తున్న అధికారులు సాధారణంగా పోలీసు శాఖ నుంచి డిప్యూటేషన్‌పై రావడం వల్ల సంస్థ స్వతంత్రతపై ప్రజల్లో సందేహాలు ఏర్పడుతున్నాయని ఆయన పేర్కొన్నారు. అవినీతిని నిర్మూలించే సంస్థ పూర్తిస్థాయిలో స్వతంత్రంగా ఉండాలంటే, నియామకం నుంచి పదవీ విరమణ వరకు అదే శాఖలో పనిచేసే శాశ్వత కేడర్‌ను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు.పోలీసు శాఖపై కూడా వివిధ సందర్భాల్లో అవినీతి ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో, అదే శాఖ నుంచి తాత్కాలికంగా ఏసీబీకి వచ్చే అధికారులు పూర్తిస్థాయిలో స్వతంత్రంగా, నిర్భయంగా అవినీతి కేసులను దర్యాప్తు చేయగలరా అనే సందేహాలు ప్రజల్లో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.అలాగే ఏసీబీ అధికారుల పనితీరును పర్యవేక్షించేందుకు ప్రత్యేక విజిలెన్స్ మరియు అంతర్గత పర్యవేక్షణ వ్యవస్థ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం ఏసీబీ ప్రధానంగా ట్రాప్ కేసులపైనే ఎక్కువ దృష్టి సారిస్తోందని, అయితే పెద్దఎత్తున జరిగే అవినీతిని అరికట్టాలంటే ఆదాయానికి మించిన ఆస్తులు (Disproportionate Assets - DA) కలిగి ఉన్న ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు మరియు అధికారులపై మరింత లోతైన విచారణలు జరపాల్సిన అవసరం ఉందని అన్నారు.?10,000 లేదా ?20,000 లంచం తీసుకుంటూ పట్టుబడే ఉద్యోగులపై చర్యలు అవసరమే అయినప్పటికీ, కోట్ల రూపాయల విలువైన అక్రమాస్తులు కూడబెట్టిన అవినీతి పరులపై దృష్టి కేంద్రీకరించడం ద్వారా అవినీతిని మరింత సమర్థవంతంగా నియంత్రించవచ్చని అభిప్రాయపడ్డారు."ట్రాప్ కేసులు అవసరమే. అయితే అవినీతికి మూలకారణమైన అక్రమాస్తులపై దృష్టి సారిస్తేనే నిజమైన అవినీతి నిరోధక చర్యలు ఫలిస్తాయన్నారు. చిన్న మొత్తాల లంచాల కంటే కోట్ల రూపాయల అక్రమ సంపదను వెలికితీయడం ద్వారా సమాజానికి ఎక్కువ ప్రయోజనం చేకూరుతుంది" అని అడ్వకేట్ ఏ.వి. రమణ పేర్కొన్నారు.ఏసీబీని పూర్తిస్థాయి స్వతంత్ర దర్యాప్తు సంస్థగా మార్చి, కానిస్టేబుల్ నుండి ఉన్నత స్థాయి అధికారుల వరకు నేరుగా నియామకాలు చేపట్టి, నియామకం నుంచి పదవీ విరమణ వరకు అదే శాఖలో సేవలందించే ప్రత్యేక కేడర్‌ను ఏర్పాటు చేయాలని, అలాగే అక్రమాస్తుల కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు.

## రాష్ట్ర ఉత్తమ పోలీసు సేవా అవార్డు గ్రహీత సీఐ కరుణాకర్‌కు ఘన సన్మానం



**జనసైన్యం సిటి**
రాష్ట్రస్థాయి ఉత్తమ పోలీసు సేవా అవార్డు అందుకున్న హుజురాబాద్ టౌన్ సీఐ టీ కరుణాకర్, కానిస్టేబుల్ హెచ్‌సీ మల్లయ్యతో పాటు ఇటీవల బదిలీపై వచ్చిన ఏఎస్ఐ బి.సంపత్‌ను హుజురాబాద్ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. టౌన్ పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి బీసీ జేఏసీ అధ్యక్షుడు సందేల వెంకన్న అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా బీసీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ, రాష్ట్రస్థాయిలో ఉత్తమ పోలీసు సేవా అవార్డు అందుకోవడం హుజురాబాద్‌కు గర్వకారణమన్నారు. సీఐ కరుణాకర్ సేవలు పట్టణానికి మంచి గుర్తింపు తీసుకొచ్చాయని కొనియాడారు.సమాజంలోని బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరిగేలా పోలీసులు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. చట్టబద్ధంగా విధులు నిర్వహిస్తూ అన్ని వర్గాల ప్రజల ఆదరణ పొందేలా సేవలు అందించాలని, భవిష్యత్తులో జాతీయస్థాయిలో ఉత్తమ పోలీసు అధికారిగా గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ ప్రధాన కార్యదర్శి ఇప్పకాయల సాగర్, శాలపల్లి ఇందిరానగర్ సర్పంచ్ కోడిగుడి ప్రవీణ్, హుజురాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు పుల్లా రాధా, అంబేద్కర్ సంఘం జిల్లా నాయకులు రామ్ సారయ్య, తునికి సమ్మయ్య, ప్రతాప్, నాగరాజు, మంచికట్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## హిత శత్రువు



మగాడు సంపాదిస్తేనే..
సమాజం గౌరవిస్తుంది
ఆడది అనుకువగా ఉంటేనే..
ఊరు వాడ అభిమానం కురిపిస్తుంది
ఎవరి పాత్ర వారు నిర్వహించాల్సిందే !
జరిగేవన్నీ అనుకూలంగా..
ఉంటాయనే గ్యారంటీ లేదు
నేడు వాస్తవం, రేపు ఓ ఆశ..
చేయవలసినవి నేడే పూర్తి చేయ్
రేపు ఉంటామో లేదో తెలియదు !
పువ్వుల రంగులు సైజులు వేరు..
ప్రతి పువ్వు సగర్వంగా పూస్తుంది
దేని ప్రాధాన్యత దానిదే మరి..
మనుషులు కూడా అంతే..
ఎవరి ప్రత్యేకత వారిది మిత్రమా !
సిగరెట్ ఆరోగ్యానికి హానికరమే..
స్మార్ట్‌ఫోన్ అంతకన్న ఎక్కువ మరి..
చరవాణి ఏకాగ్రత, నిద్ర, బంధాలను..
మింగేస్తున్న మన చేతుల్లో హిత శత్రువు
మన దేహంలో అంగమై తిష్ట వేసింది !
మాటలతో మనసుల్ని గెలిచేటోళ్లు..
పరహిత చేతలతో శ్రేయస్సు కోరేటోళ్లు..
సదాలోచనలతో లోక కళ్యాణం కోరేచోళ్లు..
సువిజ్ఞానాన్ని నిస్వార్థంగా పంచేటోళ్లు..
నైతిక విలువలను శ్వాసించేటోళ్లు..
నవ సమాజ నిర్మాతలుగా వెలుగుతారు !

మధుపాలీ

# తాను తీసుకున్న గోతిలోనే పడుతున్న చైనా..



పోరెడ్డి దామోదర్ రెడ్డి

చైనా పేరు ఎత్తగానే అందరికీ గుర్తొచ్చేది ద గ్రేట్ వాల్ ఆఫ్ చైనా. అలాగే చైనా పేరు ఎత్తగానే గుర్తొచ్చే మరో పేరు మేడ్ ఇన్ చైనా సరుకులు.

ప్రపంచవ్యాప్తంగా మేడ్ ఇన్ చైనా సరుకులు విస్తారంగా ఎగుమతి అవుతుంటాయి.

?గుండుసూది నుంచి విమానాల వరకు చైనా ఏదైనా తయారు చేసి ప్రపంచ దేశాలకు ఎగుమతి చేసే స్థాయికి చేరుకుంది.

యావత్ ప్రపంచం తయారు చేసే ఎగుమతుల్లో చైనా చేసే సరుకుల ఎగుమతులు 15 శాతం ఉంటాయని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. దీనిబట్టి చైనా సామర్థ్యం వస్తు ఉత్పత్తిలో ఏ రేంజ్‌లో ఉందో అర్థం చేసుకోవచ్చు. అయితే చైనా మరొక పని చేయడం వల్ల కూడా ఫేమస్ అవుతోంది. అదే కౌంటర్‌ఫీట్ గూడ్స్ మార్కెట్. అంటే నకిలీ వస్తువుల తయారీ వల్ల కూడా చైనా ఫేమస్ అవుతోంది. చలామణి అవుతున్న ఫేక్ లేదా డూప్లికేట్ ప్రొడక్ట్స్‌లో చైనా వాటా సుమారు 80% వరకు ఉంటుందని అధ్యయనాలు చెబుతున్నాయి.

క్షణాల్లో డూప్లికేట్ వస్తువు తయారీ..
ప్రపంచంలో ఏ మూలన ఏ వస్తువు తొలత మార్కెట్లోకి వచ్చిందంటే చాలు, చైనా వెంటనే దానికి డూప్లికేట్ తయారు చేసి మార్కెట్లో ప్రవేశపెడుతుంది. ఉదాహరణకు,ఊఊఊశ్రీవ కంపెనీ ఐఫోన్ తయారుచేసి మార్కెట్లోకి విడుదల చేసింది అంటే చాలు, క్షణాల్లో సేమ్ అలాంటి ఐఫోన్ లాంటి మరొక ఫోన్‌ను చైనా తయారు చేసి మార్కెట్లో విడుదల చేస్తుంది.ఈ నకిలీ లేదా డూప్లికేట్ మార్కెట్ విలువ 2030 సంవత్సరం నాటికి మొత్తం ప్రపంచ మార్కెట్ విలువలో 1.89 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంటుందని అంచనా వేస్తున్నారు. ఇది ఒక రకంగా చెప్పాలంటే అంతర్జాతీయ స్థాయి బ్రాండ్లకు చాలా ఇబ్బందికరమైన పరిణామంగా చెప్పవచ్చు.

**డూప్లికేట్ మార్కెట్ విస్తరించడానికి కారణం ఇదే..**

నిజానికి చైనా పాలసీలోనే ఈ నకిలీ లేదా డూప్లికేట్ ఉత్పత్తులు తయారు చేసే విధంగా అక్కడి ప్రభుత్వం సైతం ప్రోత్సహిస్తుందని చెబుతుంటారు. నిజానికి చైనా 1979వ సంవత్సరంలో అప్పటి చైనా అధినేత డెంగ్ జియావో పింగ్ విదేశీ పెట్టుబడులను ప్రోత్సహిస్తూ గేట్లు తెరిచారు. దీంతో చైనాలో పెట్టుబడులు పెట్టేందుకు ప్రపంచ స్థాయి కంపెనీలు అడుగుపెట్టాయి. ముఖ్యంగా తక్కువ జీతాలకే పనిచేసే వర్కర్లు, పెద్ద మొత్తంలో చైనీస్ మార్కెట్, దీనికి తోడు చైనాలో నైపుణ్యం కూడా కలిసి వచ్చింది అని చెప్పవచ్చు. ఫలితంగా చీఅనవ,ఞాంఅఞుం వంటి కంపెనీలు చైనాలో ఫ్యాక్టరీలు పెట్టి మరి ఎగుమతులు చేయడం ప్రారంభించాయి. ఫలితంగా ప్రపంచానికి చైనా అనేది ఒక వర్క్‌షాప్‌గా మిగిలిపోయింది. ఫలితంగా చైనా ఎగుమతులు భారీగా




పెరిగిపోయాయి.

అయితే తొలుత ఒరిజినల్ ఉత్పత్తుల కోసం ప్రారంభించిన ఫ్యాక్టరీల సమీపంలోనే నెమ్మదిగా తక్కువ ఖర్చుతో డూప్లికేట్ వస్తువులను కూడా చైనీస్ కంపెనీలు కొన్ని తయారు చేయడం ప్రారంభించాయి. అయితే వీటిపై చైనా ప్రభుత్వం ఎలాంటి ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ క్లెయిం చేసుకునే అవకాశం ఇవ్వలేదు.

పాశ్చాత్య దేశాలు ఏవైతే ఉత్పత్తులను చైనాలో పెట్టుబడులు పెట్టి తయారు చేసి ఎగుమతులు చేస్తున్నాయో, సరిగ్గా అవే ఉత్పత్తులను చైనీస్ కంపెనీలు కూడా కాస్త నాణ్యత తక్కువైనా పర్లేదు, సుమారు అలాంటి వస్తువులనే మార్కెట్లోకి విడుదల చేసేది. ఉదాహరణకు ఐఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, కంప్యూటర్లు, ఎలక్ట్రానిక్ ఉపకరణాలు చైనీస్ కంపెనీలు డూప్లికేట్ తయారు చేసి మార్కెట్లోకి విడుదల చేసేవి.

**చైనా డూప్లికేట్ మార్కెట్ పెరగడానికి కారణం ఇదే..**

అయితే చైనాలో 1990 సంవత్సరం తర్వాత ఒకసారి గా మిడిల్ క్లాస్ అనేది పెరిగింది. వీరికి అవసరాలు కూడా పెరిగాయి. ఖరీదైన వస్తువుల బదులుగా తక్కువ ఖర్చుతో వచ్చే ఈ డూప్లికేట్ వస్తువులను కొనుగోలు చేయడం అనేది వారికి తప్పనిసరి అయింది.

ఉదాహరణకు, ఒక స్మార్ట్ మొబైల్ ఫోన్ కొనుగోలు చేయాలంటే చక్కటి బ్రాండెడ్ కంపెనీకి చెందినది 30 వేల రూపాయలు ఉంటే, సరిగ్గా అలాంటి ఫోన్ అదే ఫీచర్లతో 5000 రూపాయలకే డూప్లికేట్ ఉత్పత్తి చేసి మార్కెట్లో అందుబాటులో ఉంచేవారు. దీంతో మధ్యతరగతి ప్రజలు అలాంటి ఉత్పత్తులను కొనుగోలు చేయడం ప్రారంభించారు. నెమ్మది నెమ్మదిగా ఈ సంస్కృతి ఎగుమతుల వరకు వెళ్లింది. ఫలితంగా India, Africa, Europe, South America వంటి ప్రాంతాలు చైనాకు అతిపెద్ద మార్కెట్లుగా మారిపోయాయి.

చైనాలోని Yiwu అనే ప్రాంతం ఈ డూప్లికేట్ వస్తువుల తయారీ కేంద్రంగా చెబుతుంటారు. ఇక్కడ సుమారు ప్రతిరోజు రెండు లక్షల మంది డిస్ట్రిబ్యూటర్లు సరుకులు కొనుగోలు చేస్తుంటారు. దాదాపు 2000 టన్నుల వస్తువులు ఇక్కడ ప్రతిరోజు కొనుగోలు చేస్తుంటారు.

తాను తీసుకున్న గోతిలో తానే పడ్డ చైనా..
అయితే గతంలో ఇది కేవలం బట్టలు, చెప్పులు, బొమ్మలు వంటి ఉత్పత్తులకు మాత్రమే పరిమితం అయి ఉండేది. ఇక రాను రాను పరిస్థితి చేయి దాటిపోయి ఏకంగా మందులు, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్ పరికరాల వరకు ఈ డూప్లికేట్ సంస్కృతి అనేది విస్తరించింది. దీనివల్ల అటు ప్రజల ఆరోగ్య భద్రతకు ముప్పు వాటిల్లడమే కాదు, ప్రభుత్వాలకు కూడా నష్టం కలగడం ప్రారంభించింది. చైనా ప్రస్తుతం ఒరిజినల్ బ్రాండ్స్ రక్షణ కోసం నెమ్మదిగా చర్యలు తీసుకుంటోంది.గతంలో విదేశీ ఉత్పత్తులకు మాత్రమే ఈ డూప్లికేట్‌లు మార్కెట్లోకి వచ్చేవి. రాను రాను చైనా కూడా పలు మల్టీనేషనల్ కంపెనీలకు స్థానంగా మారిపోయింది. ఇప్పుడు చైనీస్ కంపెనీలు తయారు చేసిన వస్తువులకు కూడా డూప్లికేట్‌లు చైనా మార్కెట్‌లోనే తయారవుతున్నాయి. దీనివల్ల అక్కడ స్థానిక కంపెనీలకు కూడా నష్టం వాటిల్లే పరిస్థితి ఏర్పడుతోంది.దీంతో చైనా మార్కెట్ కూడా డూప్లికేట్ వస్తువులను గుర్తించేందుకు ఒరిజినల్ వస్తువుల పైన హోలోగ్రాఫిక్ ఎఫెక్ట్స్, కలర్ షిఫ్టింగ్ ఇంకు, క్యూఆర్ కోడ్ వంటి వ్యవస్థలను ప్రారంభిస్తోంది. అంటే చైనా తాను తీసుకున్న గోతిలోనే తానే పడింది అని చెప్పవచ్చు మొత్తానికి చైనా డూప్లికేట్ మార్కెట్ అనేది చైనీస్ మార్కెట్ కి పెద్ద అడ్డంకిగా మారిపోయింది మరి చైనా ఈ సమస్య నుంచి ఎలా బయటపడుతుందో చూడాలి.


30 Years
OF EXCELLENCE
Siddartha
GROUP OF SCHOOLS
INSPIRE. EMPOWER. ACHIEVE
IVY
CBSE
HIGH SCHOOL
Proud Moment!
TREMENDOUS RESULTS IN
POLYCET-2026
A LEGACY OF LEADERSHIP & EXCELLENCE
KARIMNAGAR DISTRICT
1st
RANK
A Legacy of Leadership!
Best from Karimnagar,
Pride of Siddartha Group of Schools
R. SRI ANSHITH
HT.No: 3111144
MARKS
119/120
STATE RANK
21st
KARIMNAGAR DISTRICT
1st RANK
Guidance.
Motivation.
Success.
Under the leadership of
Dasari Sripal Reddy
Chairman, Siddartha Group of schools
Heartfelt Congratulations!
Your Hard Work,
Dedication and Determination
have made us all
extremely proud.
Keep Shining!
DREAM BIG.
WORK HARD.
ACHIEVE THE BEST.

# ప్రకృతిని ప్రేమిద్దాం జీవాన్ని రక్షిద్దాం



నేదునూరి కనకయ్య

విశ్వంలో జీవరాశుల మనుగడకు మూలాధారం అయినభూమి' గాలి నీరు ' నింగి 'నిప్పు'నేల అనే పంచభూతాలను ప్రకృతే ఈ విశ్వానికి అందించింది. పంచ భూతాల నిష్పత్తిలో సమతౌల్యత లోపించి మానవ జీవనం అస్తవ్యస్తమౌతుంది. మానవాళి పలు విపత్తులకు గురౌతుంది . ప్రకృతి వాతావరణ పర్యావరణ సమతుల్యత మానవ మనుగడకు అత్యంత అవసరం.
ఆధునికీకరణ 'పారిశ్రామికీకరణ పట్టణీకరణ' శీఘ్రంగా విస్తరిస్తున్న కార్పోటీకరణ' శాస్త్ర 'సాంకేతిక రంగాల్లో సంభవిస్తున్న పరిణామాలు ప్రకృతి విధ్వంసం దిశగా కొనసాగి పర్యావరణం పలు సవాళ్ళను ఎదుర్కొంటుంది .

### ప్రకృతి విధ్వంసం

మానవుడు తన భౌతిక అవసరాల కోసం తరతరాల ప్రకృతిని విధ్వంసం చేస్తున్నాడు. ప్రకృతి మీద ఆధిపత్యం సాదిస్తున్ననానే మాయలో పడి మానవ మనుగడకు ఆధారమైన ప్రకృతి రక్షిస్తే అది మనలను రక్షిస్తుంది అన్న వాస్తవాన్ని మరిచిపోవడం గమనార్హం.
"ప్రకృతి రక్షితే మానవ రక్షిత "అన్న సత్యాన్ని మరువ కూడదు.మానవుడు చేసే చర్యలు భవిష్యత్ తరాలకు శాపంగా పరిణమించే ప్రమాదాన్ని గుర్తించక పోవడం శోచనీయం.

### మానవ తప్పిదాలు పర్యావరణం

19వశతాబ్దం నుండి మానవ తప్పిదాల వల్ల ప్రకృతి విధ్వంసానికి గురౌతుంది. ప్రకృతిలో మానవుడు తప్ప మిగతా జీవరాశి (జీవులు) ప్రకృతి చెప్పినట్లు ప్రవర్తిస్తున్నాయి.ప్రకృతికి భిన్నంగా నడిచే మానవుడు చేసే ప్రతికూల చర్యల వలన ఏపాపం ఎరుగని మూగజీవాలు భారీమూల్యం చెల్లించ వలసి వస్తుంది. మానవుడు సాధించిన శాస్త్ర సాంకేతిక ప్రగతి మరియు జీవావరణ రంగాల్లో సాధించిన ప్రగతి దాని వల్ల కలిగిన మార్పులు మాత్రం ప్రకృతి స్వచ్ఛతకు ఉనికికి ముప్పుగా పరిమించాయి. ఒక పక్క వ్యవసాయరంగంలో హరితవిప్లవం తర్వాత అధిక దిగుబడులు పెంచేందుకు అధిక ఉత్పాదకత పేరున విచ్ఛల విడిగా వినియోగించిన రసాయనిక ఎరువులు' క్రిమిసంహారక మందుల వాడకం ఎక్కువైంది. దీనివల్ల పంట దిగుబడి పెరిగింది కాని గాలి 'నీరు' . నేల 'కలుషితమైనాయని పలు అధ్యయనాలు వెల్లడించాయి. .వ్యవసాయ రంగములో ఉపయోగిస్తున్న క్రిమిసంహారకమంధులు(అనేక వ్యాధులకు) రోగకారకాలు అవుతూ ప్రజారోగ్యనికి ప్రమాదకరంగా పరిణమించింది. మరోపక్క అతినీలలోహిత కిరణాల నుండి మానవులను కాపాడే "ఓజోన్ పొరలో" మానవాళి స్వార్థం వల్ల ఏర్పడిన రంధ్రాలు రాను రాను విస్తరిస్తున్నాయి.వీటికి తోడు పట్టణీకరణ 'పారిశ్రామిక విప్లవం జనాభా పెరుగుదల'- రియల్ ఎస్టేట్ వ్యాపారం 'అడవుల నరికివేత సహజవనరుల విధ్వంసం మితి మీరిన ప్లాస్టిక్ వాడకం ప్రకృతిని పర్యావరణాన్ని నాశనం చేస్తున్నాయి.
కేంద్ర' రాష్ట్ర 'స్థానిక ప్రభుత్వాలు అభివృద్ధి పేరున భారీ ప్రాజెక్టులను కాలుష్యకారక పరిశ్రమలను స్థాపిస్తు పర్యావరణం జీవావరణం ప్రకృతి విధ్వంసానికి పాల్పడడం గమనార్హం. దీనివల్ల అనేక సంఖ్యలో వృక్ష జాతులు జంతు జాతులు అంతరించాయి. మరికొన్ని అంతరించి పోతున్న జాబితాలోకి చేరాయి.

### ప్రకృతి రక్షణ తో సుస్తిరాభివృద్ధి

మానవుడు ఉన్నన్ని రోజులు ప్రకృతి వనరులను ఉపయోగించుకోవాలి. తర్వాత తరానికి అందించాలి. ప్రకృ వనరులు తరతరాల వారసత్వ సంపద వాటిని రక్షించాలి. భావి తరాల కోసం వీటిని భద్రపరచాలి. విధ్వంసం చేయకూడదు.వనరులను అనుభవించే హక్కుమాత్రమే వుంది. సమస్త జీవకోటితో నిండిన ప్రకృతిని సమిష్టిగా పంచుకోవాలి.గడచిన తరాలు ప్రకృతి వనరులను పొదుపుగా వాడుకున్నారు.ప్రకృతి పర్యావరణాన్ని సంతులిన పద్దతిలో ఉపయోగించారు.ప్రకృతి భూమిని మాతగా ఆరాధన భారతదేశములో ప్రకృతిని దేవతగా ఆరాధించే సంస్కృతి వుందన్న చారిత్రిక సత్యాన్ని మరిచి పోకూడదు .ఆధునికీకరణ పేరుమీద ప్రకృతి సహజవనరులను విచక్షణ రహితంగా అపరిమితంగా వినియోగిస్తూ పరిమితవనరులను కాలుష్యం చేస్తూ భావితరాల వారికి ఆర్థిక 'ఆరోగ్య సమస్యలను కానుకగా ఇస్తున్నాం.వారసులకు సంపద ఇవ్వాలని పోటీ పడుతున్న సమాజంలో స్వచ్ఛత గల ప్రకృతి పర్యావరణాన్ని ఇవ్వాలన్న స్పృహ లోపించింది.సుస్థిరాభివృద్దికి తీవ్ర విఘాతం కలిగించే దోరిణిని సమాజం విడనాడాలి.

### అటవీ క్షీణత పెరుగుతున్న కాలుష్యం

విచక్షణా రహితంగా అటవీ సందను ద్వంసం చేయడం కొల్లగొట్టడంవల్ల 33శాతం వుండాల్సిన అడవులు నేడు దేశములో21శాతానికిమించి లేవు.సగటున రోజుకు 333 ఎకరాల అటవీభూమి అదృశ్యమై పోతున్నట్లుసర్వేలు చెబుతున్నాయి.విచక్షణ రహితంగా అటవీ సంపదను విధ్వంసం చేయటం వల్ల ప్రకృతి విపత్తులు 'అకాల వర్షాలు వరదలు వచ్చి అపారమైన' ఆస్తినష్టం ప్రాణ నష్టం సంభవిస్తుంది. మానవ చర్యల వల్ల గాలి కాలుష్యం అవుతుంది.గాలి కాలుష్యం వల్ల ప్రతి యేటా 70లక్షల మంది మృత్యు వాత పడుతున్నారని వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్(ఔ1ూ) తన నివేదికలో వెల్లడించింది. వరదలు'వానలవల్ల కలుషితమైన నీరుతాగి రోగాల బారిన పడి యేటా2లక్షల మంది చనిపోతున్నరాని నీతిఆయోగ్ గణాంకాలు తెలియచేస్తున్నాయి. వ్యవసాయ' పారిశ్రామిక రంగాల విస్తరన వల్ల 85 శాతం చిత్తడి నేలలను ప్రపంచం కోల్పోయింది.75 శాతం భూఉపరితలం మార్పుకు లోనయ్యింది. .66 శాతం సముద్ర విస్తీర్ణం ప్రభావితమైందన్న అధ్యయనాంశాలు ఆందోళన కలిగిస్తున్నాయి.
ఆధునిక సౌకర్యాల పేరు మీద మానవుడు విలాస జీవితానికి అలవాటుపడి కాలుష్య కారకమైన వస్తువులను ఉపయోగిస్తూ పర్యావరణానికి హాని చేస్తున్నాడు.పారిశ్రామికీకరణ పట్టణీకరణ విస్తరణ ఫలితంగా వాతావరణములోకి అపరిమిత కర్భన ఉద్గారాలువిడిచి పెట్టడంవల్ల భూగోళం అగ్నిగోలంగ మారి"సిగ్లో భల్ వార్మింగ్ "కారణమై ఓజోన్ పొర క్షీణతకు మానవ చర్యలే ప్రత్యక్షంగా కారణం కావడం అంతే గాకుండా మనకు ఊపిరిని ఇచ్చేవాయువును కూడ కాలుష్య భరితం చేశాం. పెరుగుతున్న వాయు నీరు కాలుష్యం మనం పీల్చుకునే వాయువు కాలుష్య భరితమైయింది .నదీ జలాలు కలుషితమై తాగునీటి కొరత ఏర్పడింది. పంటల దిగుబడి లోకీలక పాత్ర పోషించే తేనెటీగలు..ఊరపిచ్చుకలు అంతరించిపోతున్నాయి .పంటల దిగుబడి తగ్గి ఆహారోత్పత్తి కొరతఏర్పడి ఆహార విపత్తు ఏర్పడే ప్రమాదంఉందని పలు అధ్యయనాల్లో వెల్లడైంది. ప్రస్తుత పరిస్థితులను పరిశీలించిన ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ కన్సర్వేషన్ ఆఫ్ నేచర్ అనే అంతర్జాతీయ సంస్థ పరిస్థితి ఇలాగే కొనసాగితే భవిష్యతులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించింది. ప్రకృతి పర్యావరణం పట్ల జరుగుతున్న నిర్లక్ష్యం విధ్వంసం '
ఇలాగే కొనసాగితే ప్రపంచములోని ప్రతి నాలుగు జీవజాతుల్లో ఒకటి అంతరించిపోయే దశలో ఉన్నట్లు అబిప్రాయపడింది .మానవుడు తన మేధస్సు ద్వారా అనేక పరిశోధనలుచేశాడు. ఆధునిక శాస్త్ర సాంకేతిక విజ్ఞానం ద్వారా అనేక ఆవిష్కరణలు చేశాడు.ఆధునిక టెక్నాలజీ వల్లఎంతోప్రగతి' పురోగతి అభివృద్ధి సాధించాడు.సాధించిన ప్రగతి ప్రకృతి పర్యావరణ వినాశన కరంగా పరిణమించింది. ప్రకృతిని రక్షించుకునే స్థితి రోజురోజుకు క్షీణిస్తుంది.దీనివల్ల ప్రకృతి వైపరీత్యాలు సంభవించి ఋతువులు గతి మారుతున్నాయి.ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరిగి పోతున్నాయి.వరదలు తుఫానులు' భూకంపాలు 'అగ్నిపర్వతాలు ""సునామీ" లు మానవ జాతిని భయపెడుతున్నాయి ."కరోనా "లాంటి ప్రాణాంతక వైరస్‌లు సులువుగా విజృంభించి మానవ జాతిని మృత్యు



కుహరంలోకి నెట్టినప్పటికి ప్రకృతి విధ్వంసాన్ని అదుపు చేయక పోవడం శోచనీయం.
ప్రకృతి ఉపద్రవాలు'మానవ దోషాలు ఒకదానికి ఒకటి తోడై ప్రపంచ మానవాళి నేడు భయం గుప్పెట్లో బతుకుతున్నారు.ప్రకృతి పర్యావరణ విధ్వంసాన్నిఆపాలి. సహజవనరుల సంరక్షణ ఉపయోగం గురించి అవగాహన కలిగించడానికి ప్రకృతి పరిరక్షణ పర్యావరణ పరిరక్షణ పద్ధతుల పట్ల ప్రజలకు అవగాహన చైతన్యము'శిక్షణా కార్యక్రమాలను సదస్సులను ఏర్పాటు చేస్తారు
ప్రపంచ పర్యావరణ దినోత్సవం చరిత్ర ప్రకృతి పర్యావరణ పరిరక్షణ దినోత్సవాన్నిప్రతి యేటా జూన్ 5 నాడు ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తారు.భూమికి కలుగుతున్న రక రకాల కాలుష్యాలను ఎలా తగ్గించాలో చర్చిస్తారు. 1972 లో తొలి సారి ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఐ'రా'స ప్రకటించింది.మానవ పర్యావరణం అనే అంశంపై స్వీడన్ రాజధాని స్టాక్ హోం వద్ద సదస్సు నిర్వహించింది 1974 లో తొలి ప్రపంచ పర్యావరణ దినోత్సవం జరిపింది. ఈ రోజు మాత్రమే ప్రపంచ దేశాలు భూమి పై ఎంతో ప్రేమను చూపిస్తాయి. భూమికి అత్యంత హాని చేస్తుంది మానవుడే.

### పలు రకాల కాలుష్యాలు

ప్రపంచం లోని అనేక దేశాల ప్రభుత్వాలు రకరకాల కాలుష్యాలను సముద్రాల్లో కి పంపిస్తునాయి. ప్లాస్టిక్ వ్యర్థాలు 'అధిక జనాభా. 'వీటికి తోడు బూతాపం. ఇప్పుడు తెలుగు రాష్ట్రాలలో పెరుగుతున్న ఎండలు దీనికి కారణం భూతాపమే తెలంగాణలో 9 యేళ్ళుగా హరిత హారములో కోట్ల మొక్కలు నాటిన చల్లదనం రావటం లేదు దానికి కారణము వాయుకాలుస్యం పెరగడమే బూమి పై ఉన్న అనేక రకాల జంతువులు ప్రాణులు అంతరిస్తున్నాయి. పక్షులు తేనె తీగలు పిచ్చుకలు తగ్గిపోవడం వల్ల ఆహార పంటల దిగుబడి తగ్గి కొరత ఏర్పడుతుంది. ఎరువులు పురుగు మందుల వినియోగం పెరగడం వల్ల భూమి సారవంతాన్ని కోల్పోయి బూమి నాశన మౌతుంది. సముద్ర జీవులను బతకనివ్వడం లేదు .
ప్రకృతి పర్యావరణ వేత్తలు ఆందోళన ప్రభుత్వాలు మాటలే తప్ప చేతల్లో పర్యావరణ రక్షణ కనిపించడం లేదని ప్రకృతి పర్యావరణ శాస్త్ర వేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ సంవత్సరం థీమ్ ప్రకృతి ప్రేరణతో వాతావరణం కోసం మన భవిష్యత్తు కోసం
అంటే మనం ప్రకృతిని నాశనం చేయడం ఆపి దాని నుండి పాఠాలు నేర్చుకుని మన భూమిని కాపాడుకోవాలని ఐక్యరాజ్యసమితి మనల్ని హెచ్చరిస్తుంది . పర్యావరణాన్ని రక్షించడం కేవలం ప్రభుత్వాల బాధ్యత మాత్రమే కాదు మనందరి బాధ్యత. దీనికోసం మనం పెద్ద పెద్ద పనులు చేయనక్కర్లేదు చిన్న మార్పులు చేస్తే చాలు
మొక్కలు నాటడం ప్రతి వ్యక్తి పుట్టినరోజు కనీసం ఒక మొక్క నాటి సంరక్షించాలి.

### ప్లాస్టిక్ నిషేధం

ఒకసారి వాడి పారేసే ప్లాస్టిక్ బ్యాగులు బ్యాటిల్స్ వాడటం ఆపేసి జనపనారా లేదా బట్ట సంచులు వాడాలి.పొదుపు నీటిని విద్యుత్తును వృధా చేయకూడదు. ప్రకృతిని మనం కాపాడితే ప్రకృతి మనల్ని కాపాడుతుంది .మన రేపటికి తరం భవిష్యత్తు కోసం ఈరోజే ఒక అడుగు ముందుకు వేద్దాం. పర్యావరణం రక్షిద్దాం జీవాన్ని నిలబెడుదాం .
భూమి నాశన మైతే మానవ మనుగడ ప్రశ్నార్థకం అవుతుంది. ప్రభుత్వాలు 'పౌర సమాజం ధరిత్రీని రక్షించుకోవాలి.ధరిత్రీ రక్షణ తో పర్యావరణ ప్రకృతి రక్షణ ప్రగతి పురోగతి సాధనకు సమిష్టిగా ఉద్యమించాలి.

### పర్యావరణ ( ప్రకృతి )రక్షణ పౌరసమాజం పాత్ర

1)చైతన్యవంత మైన పౌర సమాజం ప్రకృతి పర్యావరణ పరిరక్షణ కొరకు ఉద్యమించాలి .
2)ప్లాస్టిక్.వాడకాన్ని తగ్గించాలి.
ప్లాస్టిక్.బ్యాగులస్థానములో జనుపనార సంచులు వాడేట్లు ప్రజలకు అగాహన కలిగించాలి. .3)వాయు కాలుష్యము తగ్గించటానికి వాహనాల వినియోగం తగ్గించాలి. సైకిళ్ల వినియోగం పెంచాలి.కాలినడకు ప్రాదాన్యత ఇవ్వాలి.వ్యక్తిగత వాహనాల వాడకం తగ్గించాలి. .4) వ్యవసాయరంగంలో రసాయనిక ఎరువులవినియోగం తగ్గించాలి .సేంద్రీయ' ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి. 5)పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా సౌరశక్తి పవన శక్తి 'జలవిద్యుత్ ను అందు బాటులోకి తేవాలి . 6)పర్యావరణ ప్రకృతి పరిరక్షణకు "3ఆర్ " రెడ్యూస్ ( తగ్గించడం) తిరిగి వాడటం(రీయూజ్) పునరుద్ధరణ (రీసైక్లింగ్)వంటి పద్దతులు మనిషి జీవితములో బాగం కావాలి.7) భూగర్భ జలాల పెంపుకు ప్రతి ఇంట ఇంకుడు గుంతలు ఏర్పాటు చెయ్యాలి. 8) ప్రతి గ్రామమంలో చెక్ డ్యాములు నిర్మించాలి ."గోబర్ గ్యాస్ ప్లాంట్లను"ఏర్పాటుచేయాలి. 9)అడవుల పెంపకం పెద్ద ఎత్తున చేపట్టాలి . ప్రకృతి పర్యావరణ హితకరమైన చర్యలు చేపట్టాలి .,ప్రజల భాగస్వామ్యంతో ఎక్కువ మొక్కలు నాటాలి వాటికి సంరక్షణ చర్యలు చేపట్టాలి.అటవీ భూములు దురాక్రమణకు గురి కాకుండా కాపాడాలి .సామాజిక అడవుల పెంపకాన్ని పెద్ద ఎత్తున చేపట్టాలి . పెద్ద ఎత్తున సాగుతున్న చెట్ల నరికివేత అరికట్టాలి .ఒకచెట్టు నరికితే10చెట్లు పెంచే విదంగ నిర్బంధ చట్టాలను రూపొందించి అమలు చెయ్యాలి. భూమి కోతకు గురి కాకుండ చర్యలు తీసుకోవాలి.భూసారాన్ని రక్షించాలి చిత్తడి నేలల రక్షణచర్యలు చేపట్టాలి. 10)"జల కాలష్యాన్ని నివారించాలి. నీటిని పొదుపుగా వాడుకోవాలి. భూగర్భ జలాలను సంరక్షించు కోవాలి. 11)నేటి "కరోనా" విపత్తులో ప్రభుత్వాలు సహజవనరుల వినియోగంపై ఉదాసీనతను విడనాడాలి. అభివృద్ధి'సంరక్షణ సామాజిక 'సంక్షేమానికి సమాన ప్రాధాన్యం ఇవ్వాలి. "మహాత్మాగాంధీ చెప్పినట్లు "ప్రకృతి ప్రతి ఒక్కరిఅవసరాలను తీర్చ గలదు కాని దురాశనుకాదు ""అనే మాటను గుర్తెరిగి ప్రకృతి పర్యావరణ సంరక్షణలో ప్రతివ్యక్తి భాగస్వామి కావాలి.భావి భారత భాగ్యోదయానికి పాటు పడాలి.
12)ప్రభుత్వం మీడియా ప్రసార సాధనాలు సహజవనరుల సంరక్షణతోనే సత్వరాభివృద్ది సాధ్యమన్న విషయం సమాజంలో ప్రచారం చెయ్యాలి.
13)ప్రతి పౌరుడు ప్రకృతి పర్యావరణ సంరక్షణలో క్రమశిక్షణ కలిగిన సైనికుడిగా భాగస్వామ్యం పొందాలి.
14)ప్రకృతి రక్షణవల్ల జీవకోటి మనగడ కొనసాగుతుంది . పౌరులుగా ప్రకృతి పర్యావరణ సమతౌల్యత లోపించకుండ చూడటం మనందరి భాధ్యత . ప్రపంచ వ్యాప్తంగా ప్రకృతి పరిరక్షణ కార్యాచరణ ప్రారంభమైంది . అంతర్జాతీయ సదస్సులు 'జాతీయ సద్దస్సులు జరుగుతున్నాయి. అనేక చట్టాలు రూపొందించారు. జాతీయ 'అంతర్జాతీయ చట్టాలు రూపొందించారు. అమలు చేస్తున్నప్పటికీ ప్రజల భాగస్వామ్యం లేనిదే అనూహ్య మార్పులు రావు. 15)పర్యావరణ రక్షణ ప్రతి వ్యక్తి జీవన శైలిలో అంతర్భాగం కావాలి. 16)పాటశాల' కళాశాల'స్థాయిలో ప్రకృతి పర్యావరణ పరిరక్షణ పాఠ్యాంశంగా ప్రవేశ పెట్టాలి .యూనివర్సిటీ స్థాయిలోప్రకృతిపర్యావరణంపట్ల పరిశోధనకొరకునిధులు కేటాయించాలి . 17)గ్రామ మండల'మున్సిపాలిటి 'మున్సిపల్ కార్పొరేషన్. స్థాయిలో పర్యావరణ ప్రకృతి రక్షణ అధికారులను నియమించాలి .ప్రకృతి రక్షణలో పౌర సమాజాన్ని భాగస్వాములను చెయ్యాలి.

### ప్రకృతి మిత్ర అవార్డులు

ప్రభుత్వం ప్రకృతి రక్షణకు కృషిచేసేవారికి ప్రకృతి మిత్ర అవార్డ్ఇవ్వాలి..పరిసరాల పరిశుభ్రత 'చెట్లపెంపకం నీటి సంరక్షణ' నీటిని పొదుపుగా వాడుకోవడం 'ప్లాస్టిక్ లాంటి హానికారక ఉత్తపతుల నిషేధం. పాఠశాలలో చదివే చిన్నారులకు ప్రకృతి రక్షణ పట్ల వివిధ పోటీలు నిర్వహించి వారికి ప్రకృతి పరిరక్షణ పట్ల అవగాహన చైతన్యం కలిగించాలి. ప్రతి ఇల్లు ప్రకృతి పర్యావరణ పరిరక్షణ కేంద్రం కావాలి. ఇంటి నుండే ప్రకృతి పరిరక్షణ ఉద్యమం ప్రారంభం కావాలి .స్వచ్ఛంద సంస్థలు: మహిళా సంఘాలు' యువజన సంఘాలు 'సామాజిక 'సాంస్కృతిక సంఘాలు సమిష్టిగా ప్రకృతి పరిరక్షణ ఉద్యమంలో బహుముఖ పాత్ర పోషించాలి.
ప్రకృతి రక్షణే మానవాళి రక్షణ అన్నది ఒక నినాదం కాకుండా జీవన విధానం కావాలి.భావితరానికి స్వచ్ఛమైన ప్రకృతిని బహుమతిగా ఇద్దాం. ప్రకృతి పర్యావరణ రక్షణ మందరి కోసం భావి తరాల కోసం మనిషి మనుగడ కోసం. స్వచ్ఛబారత్' స్వస్త భారత్ సాధనకై సుస్తిరాభివృద్దితో కూడిన స్వయం స్వమృద్ధ భారత్ నిర్మాణానికి పునరంకితమౌదాం
పర్యావరణం లేనిదే మనం లేము. ప్రకృతి లేనిదే మన అభివృధి లేదు వాటిని కాపాడుదాం. భూమిని పచ్చగా ఆరోగ్యంగా ఉంచుదామని ప్రతిజ్ఞ చేద్దాం.



బేబీ లీసాకు జన్మదిన శుభాకాంక్షలు

## రాష్ట్ర కుంగ్ ఫూ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏర్పాటు

జనసైన్యం సిటి




కరీంనగర్ జిల్లా కేంద్రంలో గురువారం తెలంగాణ స్టేట్ అల్ స్టైల్స్ కుంగ్ ఫూ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.వోడ్నాల శ్రీనివాస్(అధ్యక్షుడు గా), కోడూరి శేఖర్(జనరల్ సెక్రటరీ), కస్తూరి ప్రవీణ్(ట్రెజరరీ), గౌరవ అధ్యక్షుడిగా రాజమల్లు,వైస్ ప్రేసిడెంట్ గా రవి,బాలు,సంజీవ్,జయింట్ సెక్రెటరీలు గా శ్రీకాంత్, ప్రసాద్, అడ్వైజర్లుగా రాజేందర్,రమేష్,చందు,రమేష్,ఈసీమెంబర్లు గా సౌమ్య, రహమధుల్లా,శ్రీనివాస్, ఎన్నుకున్నారు.కుంగ్ - పూ అభివృద్ధికి కృషిచేస్తామని నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు తెలిపారు.నూతనంగా ఎన్నుకైనా కార్యవర్గానికి సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

## ఇల్లంతకుంట 2వ వార్డులో బోర్‌వెల్ పనులకు శ్రీకారం



జనసైన్యం సిటి

ఇల్లంతకుంట మండల కేంద్రంలోని 2వ వార్డులో గత కొన్ని రోజులుగా నెలకొన్న తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు. స్థానిక ప్రజలు తమ సమస్యను వార్డు సభ్యుడు రేగుల కార్తిక్ దృష్టికి తీసుకువెళ్లగా, ఆయన వెంటనే స్పందించి గ్రామ సర్పంచ్ వీ.రాజు కి వివరించారుదీనిపై సర్పంచ్ వీ.రాజు మానకొండూరు శాసనసభ్యులు, టీపీసీసీ ఎస్సీ సెల్ ఛైర్మన్ డా. కవ్వంపల్లి సత్యనారాయణ గారితో మాట్లాడగా, వారి సహకారంతో 2వ వార్డులో కొత్త బోర్‌వెల్ మంజూరైంది.
ఈ నేపథ్యంలో గురువారం బోర్‌వెల్ తవ్వక పనులను ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ వీ.రాజు కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ప్రజల సమస్యను గుర్తించి వెంటనే స్పందించిన ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ కి, సర్పంచ్ వీ.రాజుకి, వార్డు సభ్యుడు రేగుల కార్తిక్‌కి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులను ఆదుకోండి

జనసైన్యం సిటి



గురువారం రాష్ట్ర సెక్రటేరియట్ లో తెలంగాణ ఉద్యమకారుల కమిటీ ఆధ్వర్యంలో, జరిగిన అఖిలపక్ష సమావేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ తరఫున రాష్ట్ర సహాయ కార్యదర్శులు, తక్కలపల్లి శ్రీనివాసరావు, ఈ టి నరసింహ,పాల్గొన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన సీపీఐ, ఉద్యమకారుల ఆకాంక్షలు మరియు వారి కుటుంబాల రక్షణ కోసం ఈ క్రింది ప్రధాన ప్రతిపాదనలను కమిటీ దృష్టికి తీసుకెళ్లింది.తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరుల కుటుంబాలకు ఇళ్లు, ప్రభుత్వ ఉద్యోగం, మరియు ఆర్థిక సాయం అందేలా చూడాలి. ఇప్పటివరకు సాయం అందని మిగిలిన కుటుంబాలను వెంటనే ఆదుకోవాలి.ఉద్యమ సమయంలో విద్యార్థులు, యువకులు, మరియు ఉద్యమకారులపై నమోదైన అన్ని రకాల పోలీస్ కేసులను ఎలాంటి షరతులు లేకుండా పూర్తిగా ఎత్తివేయాలి.వయసు పైబడిన, ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న ఉద్యమకారులకు నెలవారీ గౌరవ వేతనం అందించాలి. అలాగే వారి కుటుంబ సభ్యులందరికీ ఉచిత కార్పొరేట్ వైద్య సదుపాయం ఆరోగ్య కార్డులు, కల్పించాలి.కమ్యూనిస్టులు మరియు ఇతర సామాజిక శక్తులు చేసిన సాయుధ పోరాటాలు, మలిదశ ఉద్యమ చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలి. గన్‌పార్క్‌తో పాటు జిల్లా కేంద్రాల్లో అమరవీరుల జ్ఞాపకార్థం స్మారక చిహ్నాలను నిర్మించాలి.తెలంగాణ సిద్ధించి ఒకటిన్నర దశాబ్దం కావస్తున్నా.. నీళ్లు, నిధులు, నియామకాలతో పాటు సామాజిక సమానత్వం అనే ఉద్యమ ఆకాంక్షలు ఇంకా పూర్తిగా నెరవేరలేదు. ఉద్యమకారులను గౌరవించుకోవడం అంటే ఆ ఆకాంక్షల సాధన కోసం పనిచేయడమే."ఉద్యమకారుల కమిటీ కేవలం నామమాత్రంగా కాకుండా, క్షేత్రస్థాయిలో పర్యటించి బాధితుల నుంచి వినతులు స్వీకరించి ప్రభుత్వానికి త్వరితగతిన నివేదిక సమర్పించాలని సీపీఐ డిమాండ్ చేస్తోంది.

# శాతవాహన యూనివర్సిటీ అభివృద్ధికి కీలక నిర్ణయాలు

జనసైన్యం సిటి



శాతవాహన యూనివర్సిటీ 86వ పాలకమండలి (ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్) సమావేశం తెలంగాణ ప్రభుత్వ సచివాలయంలోని సమావేశ మందిరంలో విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి యోగితా రానా అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో హుస్నాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ విజయగిరి బిక్షపతి, శాతవాహన యూనివర్సిటీ పాలకమండలి సభ్యులు బొలిశెట్టి రజిత పాల్గొని యూనివర్సిటీ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై తమ అభిప్రాయాలు వెల్లడించారు.ఈ సమావేశంలో శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ యు. ఉమేష్ కుమార్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి. సతీష్ కుమార్ యూనివర్సిటీ ప్రగతి, భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికలు, మౌలిక వసతుల విస్తరణ, విద్యా ప్రమాణాల పెంపు తదితర అంశాలపై పాలకమండలి ముందు సమగ్ర నివేదికను సమర్పించారు.యూనివర్సిటీ అభివృద్ధి కోసం చేపట్టాల్సిన వివిధ పనులకు నిధుల కేటాయింపుతో పాటు పలు కీలక నిర్ణయాలను పాలకమండలి ఆమోదించినట్లు హుస్నాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ విజయగిరి బిక్షపతి తెలిపారు. ఈ నిర్ణయాలు శాతవాహన యూనివర్సిటీ అభివృద్ధికి మరింత దోహదపడతాయని పేర్కొన్నారు.

# ఎస్ఐఆర్ ఓటర్ మ్యాపింగ్ ను ప్రతి ఒక్కరూ చేయించుకోవాలి

జనసైన్యం సిటి

భారత ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఎస్ఐఆర్ ఓటర్ మ్యాపింగ్ ను ప్రతి ఒక్క పౌరుడు విధిగా చేయించుకోవాలని, ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ పిలుపునిచ్చారు. ఎంఐఎం పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు గురువారం నగరంలోని 31వ డివిజన్ పరిధిలో ఖాన్ పురలో ఎస్ఐఆర్ ప్రక్రియపై ఓటర్ మ్యాపింగ్ చేయించుకోవాల్సిన ఆవశ్యకతపై, ర్యాలీ ద్వారా డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించారు. వర్షం పడుతున్నప్పటికీ కూడా లెక్కచేయకుండా ఎస్ఐఆర్ ప్రక్రియపై ఓటర్ మ్యాపింగ్ పై ప్రజలకు అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ నేటి నుండి రాబోయే జూన్ 24వరకు ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియపై ఎస్ఐఆర్ ఆవశ్యకతపై నగరంలోని దాదాపు అన్ని డివిజన్లలో డోర్ టు డోర్ అవగాహన కార్యక్రమాలను, ర్యాలీ ద్వారా, పాదయాత్రల ద్వారా నిర్వహిస్తామని వెల్లడించారు. దీంతోపాటు కరీంనగర్ దారుస్సలామ్ లో ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియపై ఉదయం 10గంటల నుండి రాత్రి 9గంటల వరకు హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. కుల, మతాలకతీతంగా ప్రజలందరూ ఎస్ఐఆర్ ఓటర్ మ్యాపింగ్ ను చేయించుకోవాలని కోరారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే కరీంనగర్ ఎంఐఎం కార్యాలయం దారుస్సలాంలో సలహాలు, సూచనలు, సహాయాన్ని అందించడానికి ఎంఐఎం పార్టీ




వాలంటీర్లు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో పాటు భూపాలపల్లి జిల్లాకు ఎస్ఐఆర్ కార్యక్రమ ఎంఐఎం పార్టీ ప్రతినిధిగా పెద్ద గురుతరమైనటువంటి బాధ్యతతో తనను నియమించిన ఎంఐఎం పార్టీ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీకి గులాం అహ్మద్ కృతజ్ఞతలు తెలిపారు. నగరంలో పూర్తిస్థాయిలో ప్రతి ఒక్క పౌరుడిని ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియలో పాల్గొనే విధంగా విస్తృతంగా ఎంఐఎం పార్టీ ద్వారా తమ అధినేత అసదుద్దీన్ ఒవైసీ ఆదేశాల మేరకు ప్రచారం నిర్వహించి తీరుతామన్నారు. ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియలో పాల్గొని ఓటు మ్యాపింగ్ చేయించుకోకుంటే ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం ఉందని, ఒకవేళ ఓటు హక్కు కోల్పోతే భారత పౌరసత్వం రద్దుఅవ్వడంతో పాటు, బ్యాంకు ఖాతాలు ఫ్రీజ్ అవుతాయని, తమ తమ పేర్లపై ఉన్న ఆస్తులకు సంబంధించిన రిజిస్ట్రేషన్లు రద్దు అవుతాయని, ప్రభుత్వం వాటిని స్వాధీనం చేసుకునే అవకాశం ఉందన్నారు. జూన్ 14న ఆదివారం రోజున నగరంలోని గోదాం గడ్డ ప్రాంతంలో గల ఎస్బీఎస్ ఫంక్షన్ హాల్ లో సాయంత్రం 5గంటల నుండి రాత్రి 10గంటల వరకు ఎస్ఐఆర్ ఓటర్ మ్యాపింగ్ పై అవగాహన సదస్సు, ట్రైనింగ్ వర్క్ షాప్ ను నిష్ణాతులైన అబ్జర్వర్లతో సుమారు 1000మంది బిఎల్ఏ-2 వాలంటీర్లలకు ట్రైనింగ్ వర్క్ షాప్ ప్రోగ్రాం ఎంఐఎం పార్టీ ద్వారా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం కోకార్పొరేటర్ సయ్యద్ ఇబ్రహీం బియబాని, మాజీ కార్పొరేటర్ ఆరిఫ్ అహ్మద్, డివిజన్ కమిటీ అధ్యక్షులు తాజుద్దీన్, సలీం, ప్రధాన కార్యదర్శి యూసుఫ్, నాయకులు ఆఫ్జల్, వలి, పాషా ఉద్దీన్, డివిజన్ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.